విలేకరులు కావలెను

తెలంగాణ వాణి

తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా విలేకర్లు కావలెను.
పొలిటికల్, ప్రజాసమస్యలు, అక్రమాలపై వార్త రాసే పట్టు కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును
9703247143



TELANGANA VANI TELUGU DAILY · R N I No. APTEL/2012/53127

# తెలంగాణ వాణి

తెలుగు దినపత్రిక

తెలంగాణ వాణి TV — THE VOICE OF TELANGANA

ఎడిటర్ జెరిపోతుల సంపత్ 9912758107

సంపుటి: 16 | సంచిక : 105 | బుధవారం 12. 8. 2026 | ఎడిటర్: జెరిపోతుల సంపత్ | కరీంనగర్ | పేజీలు 8 | వెల: 5.00


## కొత్త పింఛన్లకు ఆగస్టు 31 వరకు దరఖాస్తులు

- కొత్త పింఛన్ల అర్హతలపై ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది
- ఎలిజిబిలిటీ క్రైటీరియానే ప్రస్తుత ప్రభుత్వం కూడా ప్రామాణికంగా తీసుకుంటోంది
- 2014 నుంచి 2018 మధ్య జారీ చేసిన సంబంధిత ప్రభుత్వ ఉత్తర్వుల్లోని నిబంధనల ప్రకారమే అర్హత
- అర్హులైన పేదలు, బలహీన వర్గాలకు సామాజిక భద్రత కల్పించడమే లక్ష్యం
- సామాజిక భద్రత పింఛన్ పథకం కింద కొత్త పింఛన్ల మంజూరు
- గతంలో దరఖాస్తు చేసి, అవసరమైన అన్ని పత్రాలు సమర్పించిన వారు మళ్లీ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదు
- అవసరమైన పత్రాలు సమర్పించని వారు లేదా ఇప్పటి వరకు దరఖాస్తు చేయని వారు చేసుకోవచ్చు

## నేను కాంగ్రెస్ జెండా కప్పుకోలేదు



- పార్టీ మార్పుపై ఎమ్మెల్యే పోచారం కీలక వ్యాఖ్యలు
- తాను ఏ మంత్రి పదవో, డబ్బు ఆశించి కాంగ్రెస్ వైపు అడుగులు వేయలేదు
- కేవలం బాన్సువాడ నియోజకవర్గ అభివృద్ధి కోసమే పార్టీ మార్పు
- మాజీ సీఎం కేసీఆర్ ను మోసం చేసి పార్టీ మారడం తనకు ఎంతమాత్రం ఇష్టం లేదు
- అన్నం పెట్టిన వాళ్లను తానెప్పుడూ మర్చిపోను
- నియోజకవర్గానికి రావాల్సిన పనుల కోసం తప్పనిసరి పరిస్థితుల్లోనే ఆ అడుగు పడింది
- తాను స్వార్థంతో కాకుండా కేవలం జాతీయ జెండా కప్పుకునే భావనతోనే ముందడుగు వేశాను

## కోకాపేటలో ట్రంప్ టవర్స్.. 65 అంతస్తులు, 450 ఫ్లాట్లు

- భాగ్యనగరంలో మరో అతిపెద్ద రియల్ ఎస్టేట్ ప్రాజెక్ట్ ప్రారంభం
- కోకాపేటలోని గోల్డెన్ మైల్ రోడ్డులో ట్రంప్ టవర్స్ ఏర్పాటు
- ట్రంప్ ఆర్గనైజేషన్, ట్రిబెకా డెవలపర్స్, ఐరా రియాల్టీ సంస్థలు సంయుక్తంగా వీటి నిర్మాణ బాధ్యతలు
- మొత్తం 65 అంతస్తులతో రెండు టవర్ల నిర్మాణం
- అతి ఖరీదైన 450 ఫ్లాట్లు ఉండనున్నాయి.
- ట్రంప్ టవర్స్‌కు ఇప్పటికే రెరా అనుమతులు ఇచ్చింది



# పాతబస్తీ మెట్రో రైల్ పనులను వేగవంతం చేయాలి

## ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి

- హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ ఉన్నతాధికారులతో సమీక్ష
- ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు మెట్రో విస్తరణ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలి
- ఈ కారిడార్‌లో పనులకు సంబంధించిన టెండర్ ప్రక్రియను ప్రారంభించాలి
- పెండింగ్‌లో ఉన్న భూ సేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి
- హైదరాబాద్ మెట్రోకు పెరుగుతున్న ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా అదనపు కోచ్‌లను జత చేయాలి
- ఇందుకు అవసరమైన కోచ్‌ల కొనుగోలు ప్రక్రియకు చర్యలు తీసుకోవాలి
- సాంకేతికతపై ఢిల్లీ మెట్రోను సంప్రదించి, అవసరమైన సలహాలు తీసుకోవాలి
- పాల్గొన్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు , ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్

హైదరాబాద్ తెలంగాణ వాణి)

హైదరాబాద్ మెట్రో విస్తరణ రెండో దశలో భాగంగా పాతబస్తీ మెట్రో రైల్ పనులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ పై ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షలో ముఖ్యమంత్రి పలు ఆదేశాలిచ్చారు. ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు 7.5 కిలో మీటర్ల మెట్రో విస్తరణ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని చెప్పారు. ఈ కారిడార్‌లో పనులకు సంబంధించిన టెండర్ ప్రక్రియను ప్రారంభించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న భూ సేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.



# రేవంత్‌రెడ్డి సోదరులంతా పెద్దపెద్ద కంపెనీలకు యజమానులా?

- భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్
- ఒక్క ఉద్యోగి కూడా లేకుండా కొత్తకొత్త కంపెనీలు ఏర్పాటుచేస్తున్నారు
- "సీఎం సోదరులు చిన్నచిన్న ఇంటి అడ్రస్‌లతో పెద్దపెద్ద కంపెనీలు రిజిస్ట్రేషన్ చేయించారు.
- అలాంటి ఊరుపేరు లేని కంపెనీలకు రాష్ట్రప్రభుత్వం రూ.200 కోట్ల విలువైన 5 ఎకరాల భూమి కేటాయించింది.
- అనుముల కొండల్‌రెడ్డి టెసరాక్ కంపెనీ ఛైర్మన్ అని లింక్‌డిన్ ప్రొఫైల్‌లో పెట్టుకున్నారు.
- సీఎం మరో సోదరుడు జగదీశ్‌రెడ్డి కాంట్రాక్టులు చేసుకుంటున్నారు.
- సీఎం బామ్మర్ది సృజన్‌రెడ్డికి సింగరేణిలో కాంట్రాక్టు ఇచ్చారు"

హైదరాబాద్ తెలంగాణ వాణి)

రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం మరో భారీ భూ కుంభకోణానికి తెరలేపిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. 'టెసరాక్ట్' అనే నకిలీ కంపెనీకి ప్రభుత్వం రూ. 200 కోట్ల విలువైన భూమిని కేవలం రూ. 7 కోట్లకే కట్టబెట్టిందని ఆయన ఆరోపించారు. ఈ వ్యవహారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు కొండల్ రెడ్డి ప్రమేయం ఉందని ఆధారాలతో సహా బయటపెట్టారు. టెసరాక్ట్ కంపెనీకి కనీసం ఒక ఉద్యోగి కూడా లేరు. 2025 మార్చి 31న ఆ కంపెనీయే స్వయంగా తమకు ఉద్యోగులు లేరని ప్రకటించుకుంది. ఈ కంపెనీ ఇచ్చిన ఫోన్ నంబర్ 123456789 ఇది.. ఇలాంటి నంబర్లు ఉంటాయని కూడా మాకు తెలియదు.. ఇంతటి అబద్ధపు నంబర్‌తో కంపెనీ నడుపుతున్నారంటే ప్రభుత్వం ఎంతలా అవినీతికి పాల్పడుతుందో అర్థం చేసుకోవచ్చు. టెసరాక్ట్ కంపెనీకి ఛైర్మన్‌గా సీఎం రేవంత్ రెడ్డి సోదరుడు కొండల్ రెడ్డి వ్యవహరిస్తున్నారు. ఇదే విషయాన్ని ఆయన తన లింక్డ్ ఇన్ ప్రొఫైల్‌లో కూడా బహిరంగంగా పేర్కొన్నారు. ఏరోస్పేస్, డిఫెన్స్ పరికరాలు తయారు చేస్తామన్న నెపంతో, ఎలాంటి అనుభవం లేని ఈ కంపెనీకి ప్రభుత్వం ఐదెకరాల విలువైన భూమిని కారుచౌకగా (రూ. 7 కోట్లకు) అప్పగించింది.

## తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు అవసరమైన ఏర్పాట్లు చేయాలి



తెలంగాణలో పెట్టుబడులను మరింతగా ఆకర్షించేలా డిసెంబర్‌లో నిర్వహించ తలపెట్టిన ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ సన్నద్ధతపై ముఖ్యమంత్రి ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. వ్యాపార రంగంలోని వివిధ సెక్టార్లలో గుర్తింపు పొందిన ప్రముఖులను సమ్మిట్‌లో సన్మానించేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. తెలంగాణలో పెట్టుబడులను ఆకర్షించేలా అంతర్జాతీయ ప్రమాణాలతో సమ్మిట్ ఏర్పాట్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. గత ఏడాది నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్ ద్వారా రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడులు, వాటి పురోగతికి సంబంధించిన పూర్తి వివరాలను నివేదించాలని ఆదేశించారు. పెట్టుబడుల్లో మరింత పురోగతి సాధించేందుకు అవసరమైన ప్రణాళికలను తయారు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ గారు, సలహాదారులు రామకృష్ణారావు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఎవరో చెబితే నా శాఖలో నిర్ణయాలు తీసుకోను



- కేటీఆర్‌కు మంత్రి శ్రీధర్ బాబు కౌంటర్
- టెస్సరాక్ట్ కంపెనీ భూ కేటాయింపులపై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి శ్రీధర్ బాబు ఫైర్
- సోషల్ మీడియా పోస్టుల ఆధారంగా కేటీఆర్ ఆరోపించడం సరికాదు
- టెస్రాక్ట్ కంపెనీకి భూ కేటాయింపుల అంశం నాకు తెలియదని నేను చెప్పలేదు
- భూ కేటాయింపులపై యూనిఫామ్ రేటు పెట్టుకుని ముందుకు వెళ్తాం.
- ధర రూ. 1.5 కోట్లుగా నిర్ణయించి కేటాయింపులు చేశాం.
- గత ప్రభుత్వంలో రూ. 90 లక్షలకే ఎకరం కేటాయించారు.
- గతంలో వాళ్లు ఇచ్చిన దానికంటే ఎక్కువ ధరకే ఇచ్చాం.
- 32 మంది దరఖాస్తు చేసుకుంటే అందులో టెస్రాక్ట్ ఒకటి
- ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నా పరిశ్రమలు వస్తున్నాయి.

## తెలంగాణలో 73.52 లక్షల ఓట్లకు ఎసరు?




ఓటరు జాబితా సవరణలో భాగంగా జూన్? 25న మొదలై 45 రోజుల పాటు సాగిన కీలక ఘట్టం ముగిసింది. రాజకీయ పార్టీలు, ఎన్నికల సంఘం వినతితో రెండుసార్లు గడువు పొడిగించిన సంగతి తెలిసిందే. అయినప్పటికీ రాష్ట్రంలో 73.52 లక్షల ఓటర్లు ఎన్యూమరేషన్ ఫారాలను సమర్పించలేదని ఎన్నికల సంఘం గుర్తించింది. వీరికి ఇక ఓటు హక్కు ఉండదని అధికారులు స్పష్టం చేస్తున్నారు. సోమవారం సాయంత్రం 6 గంటల వరకు ఈసీ ప్రకటించిన లెక్కల ప్రకారం.. రాష్ట్రంలో 3,38,26,448 ఓటర్లు ఉంటే 2,64,73,616 ఓటర్లు మాత్రమే ఎన్యూ మరేషన్ ఫారాలు సమర్పించారు. మిగిలిన 73.52 లక్షల మంది ఓటర్లు తమ ఫారాలను సమర్పించలేదు. ఇందులో అత్యధికంగా ముందు నుంచి ఊహించినట్లుగానే హైదరాబాద్ జిల్లానే టాప్‌లో ఉంది .



## ఈ నెల 15న సంగారెడ్డిలో సీఎం రేవంత్ బహిరంగ సభ

- లక్ష మందితో సీఎం సభ నిర్వహణకు ఏర్పాట్లు
- ఉమ్మడి మెదక్ జిల్లాలోని 10 నియోజకవర్గాల నుంచి ఒక్కొక్కరికి కొత్త స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ
- సభా వేదికపై 10 మంది లబ్ధిదారులకు స్వయంగా స్మార్ట్ రేషన్ కార్డులు అందజేత
- సచివాలయంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సమీక్ష
- సభను ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఎలాంటి లోపాలు లేకుండా ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు

# నిషేధిత భూములపై ఆందోళన వద్దు..



- అర్హులందరికీ న్యాయం చేస్తాం
- రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ
- కొత్తగా ఎలాంటి భూములను తమ ప్రభుత్వం నిషేధిత జాబితాలో చేర్చలేదు
- గత ప్రభుత్వం నుంచి కొనసాగుతున్న చట్టపరమైన సాంకేతిక చిక్కులను పరిష్కరించి బాధితులకు ఊరట
- భూముల రెగ్యులరైజ్‌కు సంబంధించి ప్రభుత్వం ఇప్పటి వరకు జారీ చేసిన జీవోలు, ఉత్తర్వులు, మెమోలు,
- అన్ని డాక్యుమెంట్లను 14వ తేదీ లోగా ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలి
- ఫోర్జరీ డాక్యుమెంట్లకు చెక్ పెట్టవచ్చని, రిజిస్ట్రేషన్ సమయంలో సబ్ రిజిస్ట్రార్‌లకు స్పష్టత వస్తుంది
- ఏది బోగస్ డాక్యుమెంట్, ఏది నిజమైన డాక్యుమెంట్ అనే దానిపై సూపర్ చెక్ చేసుకోవడానికి వీలు
- మరింత పారదర్శకత కోసం పహానీలు కూడా సబ్ రిజిస్ట్రార్‌కు యాక్సెస్ ఉండేలా చర్యలు



## గురుకుల ఆశ్రమ పాఠశాలలో ముగ్గురు విద్యార్థినులు మృతి

హైదరాబాద్ తెలంగాణ వాణి)

గురుకుల ఆశ్రమ పాఠశాలలో పాముకాటుతో ముగ్గురు విద్యార్థినులు మృతి చెందిన ఘటన మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లాలో కలకలం సృష్టించింది. గడ్చిరోలి జిల్లా ధనోరా ఆశ్రమ పాఠశాలలో సోమవారం రాత్రి భోజనం అనంతరం విద్యార్థులు నేల పై నిద్రిస్తున్న సమయంలో అను (12), దీపిక (14), సుష్మిత (12) పాముకాటుతో మృతి చెందగా.. మరో ఇద్దరు విద్యార్థినుల పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం హెలికాప్టర్‌లో నాగ్‌పూర్‌కు తరలించారు. మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున పరిహారం ప్రకటించిన మహారాష్ట్ర సర్కార్.. వారి కుటుంబాలను అన్నివిధాలా ఆదుకుంటామని భరోసా ఇచ్చింది. ఇక ఘటనతో ఆశ్రమ పాఠశాలలో తీవ్రవిషాదం నెలకొంది.

## వ్యక్తిగత పరిశుభ్రత తోనే సంపూర్ణ ఆరోగ్యం.

**దండి లక్ష్మి మున్సిపల్ చైర్ పర్సన్ హుస్నాబాద్.**




**హుస్నాబాద్ ఆగస్టు 11 (తెలంగాణ వాణి ఆర్ సి)**
హుస్నాబాద్ పట్టణంలో కస్తూర్బా గాంధీ విద్యాలయంలో మేరా యువభారత్ (మైభారత్) సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛత పక్షవాడ కార్యక్రమంలో భాగంగా ఆగస్టు ఒకటో తారీకు నుండి15 వరకు సిద్దిపేట జిల్లా స్థాయి స్వచ్ఛత పక్షవాడ కార్యక్రమాల్లో భాగంగా స్వచ్ఛభారత్ పరిసరాల పరిశుభ్రతతో విద్యార్థుల పాత్రను అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు గెలుపొందిన విజేతలకు హుస్నాబాద్ మున్సిపల్ చైర్మన్ దండి లక్ష్మి గారి చేతులమీదుగావిద్యార్థులకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది. అదేవిధంగా వలస శంకరయ్య జ్ఞాపకార్థం విద్యార్థులకు వాలీబాల్ నెట్టు స్కిప్పింగ్ తెన్ని కాయిన్ వితరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా హుస్నాబాద్ మున్సిపల్ చైర్మన్ దండి లక్ష్మి మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఆమె విద్యార్థులతో అన్నారు క్రమశిక్షణ గల విద్యార్థులుగా పాఠశాలకు చదువులో రాణించి పేరు ప్రఖ్యాతలు తీసుకోవాలని ఆమె విద్యార్థులతో అన్నారు. చదువు ద్వారానే సమాజంలో గుర్తింపు పడతారని తల్లిదండ్రుల కలలు నిజం చేసేందుకు కృషి చేయాలని అన్నారు  మహాత్మా గాంధీ జి స్వచ్ఛ తో పాటు పరిశుభ్రమైన అభివృద్ధి చెందిన భారత దేశాన్ని కలగన్నారు. భరతమాతనుపరిశుభ్రంగా ఉంచడం ద్వారా దేశానికి సేవ చేయడం మనందరి బాధ్యత అనివిద్యార్థులతో అన్నారు నేను పరిశుభ్రత పట్ల ఎల్లప్పుడు నిబద్ధతతో ఉంటాన నేనుపరిశుభ్రతతో కోసం నా సమయాన్ని కేటాయిస్తానని ప్రతిజ్ఞ చేసినట్టు వారు విద్యార్థుల తో తెలిపారు. హుస్నాబాద్ పట్టణాన్ని స్వచ్ఛతమైన పట్టణాన్ని తీర్చినందుకు కృషి చేస్తున్నట్టు ఆమె తెలిపారు స్వచ్ఛతమైన పట్టణ కోసం ప్రజలు విద్యార్థులు మేధావులు అందరూ కృషి చేయాలని ఆమె పేర్కొన్నారు.  పట్టణంలో స్వచ్ఛ భారత్ మిషన్ సందేశాన్ని విస్తృతంగా ప్రచారం చేస్తున్నట్టు ఆమె తెలిపారు   పట్టణంలో స్వచ్ఛత కార్యక్రమములో యువజన సంఘాలు మహిళా సంఘాలు యువత విద్యార్థులు స్వచ్ఛంద సంస్థలు అందరూ భాగ్యస్యం కావాలని ఆమె పిలుపుని ఈ కార్యక్రమంలో ప్రముఖ సంఘ సేవకులు సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు వలస సుభాష్ చంద్రబోస్ కౌన్సిలర్లు అనూష తిరుపతి కస్తూర్బా గాంధీ  విద్యాలయం ప్రత్యేక అధికారిని రాగుల మమత ఉపాధ్యాయురాలు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## బిజెపి  ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శిగా నల్లగంతులు వెంకటయ్య

**డిండి ఆగష్టు 11( తెలంగాణ వాణి ప్రతినిధి)**




డిండి మండల కేంద్రం చెందిన నల్లగంతుల వెంకటయ్యను భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శిగా ఎన్నుకున్న పార్టీ పెద్దలకు, నాయకులకు, కార్యకర్తలకు నా హృదయపూర్వక ధన్యవాదములు. నాపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్కి,బీజేపీ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి  గంగిడి మనోహర్ రెడ్డికి. బీజేపీ నల్గొండ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి కి బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు పిట్టల శ్రీనివాస్ ముదిరాజ్ కి బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు వానం నరేందర్ రెడ్డి కి. అసెంబ్లీ కన్వీనర్ ఏ టీ కృష్ణ కి మండల అధ్యక్షులు సింకర్ సైదాజీకి కృతజ్ఞతలు పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తూ ఓబీసీ మోర్చా బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి నా వంతు కృషి చేస్తానని హామీ ఇస్తు అందరికి ధన్యవాదములు.

## ప్రశాంతంగా ముగిసిన అడిట్

**డివిజన్ పరిధిలో మొత్తం 169 స్కూళ్ల ఆడిట్ ఒక్కరోజే**



**పటాన్ చెరు, ఆగస్టు 11, (తెలంగాణ వాణి):**
పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలో ఉన్న నాలుగు మండలాలు పటాన్ చెరు, రామ చంద్ర పురం, అమీన్ పూర్, జిన్నారం, గుమ్మడిదల మండలాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలల  కు సర్వ శిక్ష అభియాన్, ఇతర పథకాల ద్వారా విడుదలైన నిధుల వినియోగానికి సంబంధించిన ఆడిట్ మంగళ వారం నాడు పూర్తి అయింది. పటాన్ చెరు మండలంలో 42 స్కూళ్లు రామ చంద్ర పురం లో 32, అమీన్ పూర్ లో 21, జిన్నారం లో 38, గుమ్మడిదల లో 36 పాఠశాలల కి సంబంధించిన విద్యా శాఖ సంబందమైన ఆర్థిక లావాదేవీల రికార్డుల పరిశీలన మంగళ వారం నాడు పటాన్ చెరు పట్టణంలోని పి వీ నరసింహ రావు ఆడిటోరియం లో స్థానిక మండల విద్యాధికారి నాగేశ్వర్ నాయక్ పర్యవేక్షణ లో నిర్వహించారు. హైదరాబాద్ నుంచి వచ్చిన ప్రత్యేక బృందం మండలాల వారీగా అడిట్ వ్యవహారాలను తనిఖీ చేశారు. దివిజన్ లోని 5 మండలాల పరిధిలోని ఉన్నత, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల హెడ్ మాస్టర్ లు ఈ సందర్భంగా వారి వారి గత ఆర్థిక సంవత్సరం కి సంబంధించిన క్యాష్ బుక్ ఇతర యూసీ లు తీసుకుని వచ్చి అడిట్ చేయించుకున్నారు. అడిట్ సభ్యులు అన్ని రికార్డులను పరిశీలించి సంబంధిత స్కూల్ హెడ్ మాస్టర్ కి అడిట్ సర్టిఫికెట్ అందజేశారు. ఈ కార్య క్రమంలో మండల వనరుల కేంద్రం సిబ్బంది విక్టర్, ఉమారాణి, సాయి, ప్రశాంతి అడిట్ సిబ్బందికి సహకారం అందించారు.

## లిబాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ పోలీస్ శాఖకు మంచి పేరు తేవాలి.

**జిల్లా ఎస్పి అశోక్ కుమార్**

**జగిత్యాల: ఆగస్టు 11 (తెలంగాణ వాణి ప్రతినిధి)**




కొత్త బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆకాంక్షించారు. జిల్లా పోలీస్ ఇంటిలిజెన్స్ విభాగంలో హెడ్ కానిస్టేబుల్గా విధులు నిర్వహిస్తున్న వావిలాల గంగాధర్ ఇటీవల ఏఎస్ఐగా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా మంగళవారం జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ పదోన్నతి పొందిన గంగాధర్కు అభినందనలు తెలిపారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తూ, విధి నిర్వహణలో నిబద్ధత, క్రమశిక్షణతో ముందుకు సాగాలని సూచించారు. పదోన్నతి అనేది బాధ్యతను మరింత పెంచుతుందని, ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ శాంతిభద్రతల పరిరక్షణలో కీలకంగా వ్యవహరించాలని ఎస్పీ సూచించారు. పదోన్నతి పొందిన గంగాధర్ ఎస్పీకి కృతజ్ఞతలు తెలిపారు.

# అమరుల యాదిలో గీతన్నల చైతన్య యాత్ర

**కొమురవెల్లిలో ఘన స్వాగతం.. మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సంఘీభావం**

**కొమురవెల్లి, ఆగస్టు 11 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
అమరుల యాదిలో గీత కార్మికుల సమస్యల పరిష్కారం, గౌడుల హక్కుల సాధన కోసం కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు మేకపోతుల రమణగౌడ్ ఆధ్వర్యంలో చేపట్టిన గీతన్నల చైతన్య బస్ యాత్ర సోమవారం కొమురవెల్లి మండల కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కొమురవెల్లి మండల అధ్యక్షులు తాళ్లపల్లి రాజు గౌడ్ ఆధ్వర్యంలో గీతన్నలు, గౌడ సంఘాల నాయకులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని బస్సు యాత్రకు ఘన స్వాగతం పలికారు. కొమురవెల్లి పట్టణంలో గీతన్నల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహం వద్దకు చేరుకున్నారు. అక్కడ పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి అమరులైన గౌడ వీరులను స్మరిస్తూ అనంతరం గౌడుల ఐక్యత



వర్ధిల్లాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల రమణగౌడ్ మాట్లాడుతూ.. ఎన్నికల ముందు రాష్ట్ర ప్రభుత్వం గౌడ సంఘాలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, రాష్ట్రంలోని గీత కార్మికులను, గౌడ సంఘాలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. గీత కార్మికుల సంక్షేమం కోసం సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన చైతన్య బస్సు యాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బస్ యాత్రకు బిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి విరాసతోళ్ల శ్రీనివాస్‌గౌడ్ సంఘీభావం తెలిపారు. గీతన్నల హక్కుల సాధన కోసం చేపట్టిన చైతన్య యాత్ర విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి వేలాదిమంది గౌడన్నలు తరలివచ్చారు. మల్లన్నను దర్శించుకున్న గీతన్నల నేతలు అనంతరం మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌తో పాటు కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల రమణగౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, కార్యదర్శులు బూడిద గోపి, వెంకటమలు తదితరులు కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వారికి తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శులు, వివిధ మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు, సంఘం సభ్యులు, గౌడ సంఘాల నాయకులు, గీత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి చెక్కు అందజేత

**రూ.1 లక్ష విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కును అందించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**

**జగిత్యాల: ఆగస్టు 11 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
జగిత్యాల పట్టణంలోని 33వ వార్డుకు చెందిన కుక్కల పెద్ద భీమయ్య, తండ్రి బీమా రాజంకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన రూ.1 లక్ష విలువైన చెక్కును జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అందజేశారు. జగిత్యాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ లబ్ధిదారుడికి చెక్కును అందించారు. ఈ సందర్భంగా సీఎం సహాయ నిధి పేద, మధ్యతరగతి కుటుంబాలకు వైద్య ఖర్చుల విషయంలో ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 33వ



వార్డు కౌన్సిలర్ పంబాల సుజాత రాము, నాయకులు శరత్ రావు, శంకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## 11వ,వార్డులో పరిశుభ్రత పరిసరాల స్వచ్ఛతపై అవగాహన.

**వార్డు కౌన్సిలర్ పూదరి వరప్రసాద్ గౌడ్.**

**హుస్నాబాద్ ఆగస్టు 11 (తెలంగాణ వాణి ఆర్ సి)**
హుస్నాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 11వ,వార్డులో సఫాయి అప్నా భీమారీ భగావో (సాబ్) కార్యక్రమాన్ని వార్డు కౌన్సిలర్ పూదరి వరప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చైర్ పర్సన్ దండి లక్ష్మి హాజరై కౌన్సిలర్లతో కలిసి ఇంటింటికీ తిరిగి ప్రజలకు పరిశుభ్రత, పరిసరాల స్వచ్ఛతపై అవగాహన కల్పించారు. అనంతరం కౌన్సిలర్ పూదరి వరప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ పట్టణ ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఇంటి చుట్టూ నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని,పాత టైర్లు, కుండలు, ఇతర వస్తువుల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చేతులను తరచుగా పరిశుభ్రంగాకడుక్కోవాలని,డయేరియా,డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులు రాకుండా తగినజాగ్రత్తలుపాటించాలని కోరారు. ఇంటిపరిసరాల్లో రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలని, తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందించాలనిసూచించారు. పరిశుభ్రతను పాటించడం ద్వారా ప్రజలు ఆరోగ్యంగా ఉండటంతో పాటు పట్టణాన్ని స్వచ్ఛంగా ఉంచుకోవచ్చని తెలిపారు. ఈకార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ చిత్తారి పద్మ, కౌన్సిలర్లు బురుగు లత, కొండ రజిత, పిల్లి తిరుపతి, గడిపే సంపత్, సావుల మంజుల,వైద్యం కిరణ్ ప్రసాద్, గాదెపాక రవీందర్, శోభన్ బాబు, ప్రజాప్రతినిధులు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ బాల ఎల్లం, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ రవికుమార్, జవాన్ ప్రభాకర్, శ్రీకాంత్, మున్సిపల్ సిబ్బంది వార్డు సభ్యులు   పాల్గొన్నారు.

# బోనాల సాక్షిగా.. కళాకారుల ఐక్యత!

- రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి..
- రైతాంగానికి మంచి పంటలు పండాలి
- కళాకారులకు ఎల్లప్పుడూ అండగా ఉంటా
- మాజీ మంత్రి జీవన్ రెడ్డి

**జగిత్యాల: ఆగస్టు 11 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
జగిత్యాల జిల్లా కేంద్రంలో కళాకారుల ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల పండుగలో మాజీ మంత్రి,బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాకారులు, ఆడబిడ్డలు బోనాలు ఎత్తుకుని ఘనంగా నిర్వహించిన ఉత్సవాల్లో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి కాలం అనుకూలంగా ఉండాలని ఆకాంక్షించారు. రైతాంగానికి మంచి పంటలు పండాలని, సమాజం శాంతి,సౌభాగ్యాలతో కళకళలాడాలని కోరుతూ ఆడబిడ్డలు బోనాలు ఎత్తుకుని పండుగను ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో అప్పటి ఉద్యమ నాయకత్వం పిలుపు మేరకు కళాకారులు, జానపద కళాకారులు కీలక పాత్ర పోషించారని జీవన్ రెడ్డి గుర్తుచేశారు. గజ్జె కట్టి ప్రజలను చైతన్యపరిచారని, తెలంగాణ భావనలను ప్రజల్లోకి తీసుకెళ్లారని అన్నారు. నీళ్లు, నిధులు,నియామకాలు తెలంగాణ ప్రజల హక్కులనే భావనను ప్రజల్లో బలంగా నాటడంలో కళాకారుల పాత్ర మరువలేనిదన్నారు. గోదావరి, కృష్ణా జలాలపై తెలంగాణకు హక్కులు సాధించుకోవాలనే ఉద్యమ స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కళాకారులు ముందుండి పనిచేశారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి దశాబ్ద కాలం పూర్తయినప్పటికీ ఇంకా సాధించాల్సింది ఎంతో ఉందన్నారు. రాబోయే కాలంలో జల వనరులపై హక్కులు సాధించడంతో



పాటు యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఒక్కరికీ విద్య,ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం ప్రభుత్వ లక్ష్యంగా ఉండాలని ఆకాంక్షించారు. జగిత్యాల ఉద్యమాల గడ్డ అని, తెలంగాణ ఉద్యమంలో జగిత్యాల ప్రత్యేక పాత్ర పోషించిందని జీవన్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమాన్ని బలోపేతం చేసేందుకు జగిత్యాల కళాకారులు నిస్వార్థంగా ముందుకు వచ్చి ప్రజలను చైతన్యపరిచారని గుర్తుచేశారు. ప్రస్తుతం కళాకారులు ,ఆడబిడ్డలు బోనాలు ఎత్తుకుని నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని చూస్తుంటే తెలంగాణ తల్లి బోనం ఎత్తుకుని ముందుకు సాగుతున్నట్లుగా అనిపిస్తోందన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కళాకారులు చేసిన కృషికి అభినందనలు తెలిపారు. భవిష్యత్తులోనూ కళాకారులను ఆదరించే విధంగా, వారికి అండగా నిలిచే విధంగా తాము కృషి చేస్తామని చెప్పారు. కళాకారులకు బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ నాయకత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని,తాను కూడా ఒక సోదరుడిగా,ఆప్తుడిగా వారికి తోడుగా ఉంటానని జీవన్ రెడ్డి భరోసా ఇచ్చారు.

## కేంద్రీయ విద్యాలయంలో వాక్-ఇన్ ఇంటర్వ్యూలు

**జగిత్యాల: ఆగస్టు 11 (తెలంగాణ వాణి ప్రతినిధి)**



జగిత్యాల జిల్లా చల్గల్‌లోని కేంద్రీయ విద్యాలయంలో 2026--27 విద్యా సంవత్సరానికి వివిధ పోస్టుల్లో ఒప్పంద ప్రాతిపదికన సిబ్బంది ఎంపిక కోసం వాక్-ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. ఆగస్టు 24న బాలవాటిక ఉపాధ్యాయులు, ప్రాథమిక ఉపాధ్యాయుల పోస్టులకు, ఆగస్టు 25న కంప్యూటర్ ఇన్‌స్ట్రక్టర్, స్పెషల్ ఎడ్యుకేటర్, సంగీతం/నృత్య శిక్షకుల పోస్టులకు వాక్-ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అర్హత, ఆసక్తి కలిగిన అభ్యర్థులు సంబంధిత విద్యార్హతలు, ధ్రువపత్రాలతో నిర్ణీత తేదీల్లో కేంద్రీయ విద్యాలయ చల్గల్‌కు హాజరు కావాలని కలెక్టర్ సూచించారు. ఇంటర్వ్యూలకు సంబంధించిన అర్హతలు, ఖాళీలు, సమయాలు, అవసరమైన ధ్రువపత్రాల వివరాల కోసం కేంద్రీయ విద్యాలయ చల్గల్‌ను సంప్రదించాలని, అలాగే కేంద్రీయ విద్యాలయ సంఘటన్ అధికారిక వెబ్‌సైట్‌ను పరిశీలించాలని తెలిపారు.

# అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమి పూజ

**రూ.5 లక్షల ప్రభుత్వ నిధులతో అభివృద్ధి పనులు**

**జగిత్యాల: ఆగస్టు 11 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
జగిత్యాల పట్టణంలోని శ్రీ భక్త మార్కండేయ ఆలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ.5 లక్షల నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్యలు భూమిపూజ చేశారు. అంతకుముందు ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసి భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ కాటిపెల్లి గంగారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, గిరి నాగభూషణం, టీపీసీసీ సెక్రటరీ బండ శంకర్, కోఆప్షన్ సభ్యులు సతీశ్, వీరబత్తిని శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు కొత్త మోహన్, కౌన్సిలర్లు పవిత్ర మహేష్, సాయి కిరణ్, వేముల శ్రీనివాస్,



అధ్యక్షులు భోగ గంగాధర్, కార్యవర్గ సభ్యులు, సంఘం సభ్యులు, నాయకులు క్యాదసు నాగయ్య, నక్కల రవీందర్ రెడ్డి, వినోద్, కుసరి అనిల్, దుమాల రాజ్ కుమార్, మహేందర్, శ్రవణ్, పంబాల రాము, కూతురు శేఖర్, దాసరి ప్రవీణ్, అల్లే గంగ సాగర్, డీఈ మిలింద్, ఏఈ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని మృతదేహం గుర్తింపు



**మధిర, ఆగస్టు 11 (తెలంగాణ వాణి):**
మధిర పట్టణంలోని వైరా ప్రధాన రహదారి సమీపంలో లభ్యమైన గుర్తుతెలియని మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. మృతుడు పశ్చిమ బెంగాల్‌కు చెందిన ఖలీమ్ (55) గా నిర్ధారించారు. ఉపాధి కోసం ఎన్టీఆర్ జిల్లా గంపలగూడెం మండలం ఊటుకూరులో వలస కూలీగా పనిచేస్తున్నట్లు తెలిపారు. మృతుడికి భార్య, నలుగురు పిల్లలు ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. మృతిపై అనుమానాలు ఉండటంతో కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# హిందువుల ఐక్యతతోనే సనాతన ధర్మం కాపాడవచ్చు...

**రాయికల్: ఆగస్టు 11(తెలంగాణ వాణి):**
శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారి 70వ తిరునక్షత్ర మహోత్సవాల సందర్భంగా దేశంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని,లోకకల్యాణం,ధర్మస్థాపన, ధర్మపాలకుల రక్షణ జరగాలనే విద్రోహుల,తీవ్రవాదుల నుండి దేశం సంరక్షించబడాలనే,భక్తుల ధర్మబద్ధమైన కోరికలు నెరవేరాలనే సత్ సంకల్పాలతో వీరాపూర్ లో భగవద్గీత ధర్మ ప్రచారక్ లు జవ్వాజి శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో,వికాస తరంగిణి ఆధ్వర్యంలో శ్రీరామ హృదయ కలశ యాత్ర గ్రామ పంచాయితీ నుండి శ్రీ హనుమాన్ దేవాలయం వరకు ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వహకులు,భగవద్గీత ధర్మ ప్రచారకులు జవ్వాజి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడూతూ హిందువులు కులాల వారిగా,రాజకీయాల వారిగ విడిపోవడం,అనైక్యత కారణంగా హిందువుల శక్తిపీఠాలు,శక్తి కేంద్రాలైన దేవాలయాలపై,సనాతన ధర్మంపై కొందరు విద్రోహులు దాడులు చేయడం చూడడం బాధాకరమని,కేవలం సనాతన ధర్మంలోనే లోకా సమస్తా సర్వేజన సుఖినోభవంతు,స్వీయ ఆరాధన,సర్వ ఆధరణ అనే ఆచరణాత్మకత కనిపిస్తుందని, హిందువుల ఐక్యత తోనే దేవాలయాలు,సనాతన ధర్మంపై



విద్రోహుల దాడులను అరికట్టవచ్చని ఇకనైనా హిందువులు ఐక్యంగా వుండాలని అన్నారు. ఆర్.ఎస్.ఎస్ జిల్లా సహకార్యవాహ్ కొంగరి సాయి కృష్ణ శ్రీరామున్ని ఆదర్శంగా తీసుకుని నిత్యజీవితంలో ఆచరించాలని అన్నారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కవి రచయిత కనికరపు స్వామి,జవ్వాజి రాములు, సోమ రాజు,మోతె ప్రదీప్,దమ్మ రాజు, కోమటి రమేష్, నారాయణ, బైరి అక్షయ్,నరేందర్,లచ్చన్న,లత, లలిత, లావణ్య,మమత 200 మంది అంజనేయ స్వామి భక్తులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## అమ్మ వారి కృపతో అందరు శుభిక్షంగా ఉండాలి

**మందమర్రి ఆగస్టు 11 (తెలంగాణ వాణి)**

అమ్మ వారి కృపతో అందరు శుభిక్షంగా ఉండాలని నియోజక ప్రజలు సుఖ సంతోషాలతో గడపాలని మాజీ ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు పేర్కొన్నారు.ఆషాఢ మాస బోనాల ఉత్సవాలలో భాగంగా మందమర్రి పట్టణంలోని సి ఎస్ పి రోడ్డు అమ్మ వారి ఆలయం ఆధ్వర్యంలో మంగళవారం బోనాల జాతర వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగా ముఖ్య అతిదులుగా పాల్గొన్న మాజీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే నల్లాల ఓదేలు భాగ్యలక్ష్మి ( మాజీ జెడ్ పి ఛైర్ పర్సన్ ) దంపతులు ముందుగా పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భోనాల జాతరను ప్రారంభించారు.ఈ సందర్బంగాబోనమెత్తుకొని వెంకటేశ్వర ఆలయం నుంచి సి ఎస్ పి అమ్మవారి ఆలయం వరకు ఊరేగింపుగా భోనాల ఉత్సవాల్లో నృత్యాలు చేస్తూ, ఉత్సాహంగా పాల్గొన్నారు.అనంతరం ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని, సారె, ఓడి బియ్యం, పట్టు వస్త్రాలు సమర్పించి నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమం లో ఎస్సై నరేష్ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ రాజర్షిషా



**ఆదిలాబాద్, ఆగస్టు : 11 ( తెలంగాణ వాణి ప్రతినిధి )**

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జిల్లా కేంద్రంలో ఎలాంటి లోపాలు లేకుండా, అత్యంత వైభవంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణ, ముందస్తు ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో ఆయన ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించి, జాతీయ పతాకావిష్కరణ, పోలీసు గౌరవ వందనం, సాంస్కృతిక ప్రదర్శనలు, వివిధ శాఖల స్టాళ్ల ఏర్పాటుపై అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వేడుకల నిర్వహణ నిమిషాల వారీగా పక్కా ప్రణాళిక ప్రకారం జరగాలని సూచించారు. విద్యార్థులు ప్రదర్శించే సాంస్కృతిక కార్యక్రమాల్లో జాతీయ సమైక్యత ప్రతిబింబించేలా చూడాలని పేర్కొన్నారు. అవార్డుల ప్రధానోత్సవంపై స్పందిస్తూ, ఈసారి అన్ని శాఖల నుంచి ఇచ్చే పురస్కారాల జాబితాను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే వేడుకల ప్రాంగణంలో ప్లాస్టిక్ వాడకాన్ని సంపూర్ణంగా నిరోధించాలని, నిరంతర విద్యుత్ సరఫరా, పారిశుధ్యం, తాగునీరు, వైద్య సదుపాయాలు నిరంతరం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. వివిధ సంక్షేమ, అభివృద్ధి శాఖల ఆధ్వర్యంలో ప్రదర్శన స్టాళ్లను సైతం సమర్థవంతంగా ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్లు ఆర్.ఎస్.చిత్రూ, రాజేశ్వర్, డిఆర్ఓ స్రవంతి, ఆర్డీఓలు జగదీశ్వర్ రావు, మోహన్ సింగ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆయా మండల తహశీల్దార్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో ఇంగ్లీష్‌పై పట్టు సాధించాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షిషా**



**ఆదిలాబాద్, ఆగస్టు : 11 ( తెలంగాణ వాణి ప్రతినిధి )**

పాఠశాల విద్యార్థుల్లో అంతర్జాతీయ స్థాయి నైపుణ్యాలను పెంపొందించేందుకు 'స్పోకెన్ ఇంగ్లీష్' కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. జిల్లా కేంద్రంలోని జడ్పీ సమావేశ మందిరంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'స్పోకెన్ ఇంగ్లీష్ ప్రోగ్రామ్, అదిలాబాద్' ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని సుమారు 250 నుంచి 260 పాఠశాలల్లో స్పోకెన్ ఇంగ్లీష్ కార్యక్రమాన్ని అమలు చేయనున్నట్లు తెలిపారు. రాబోయే ఆరు నెలల కాలంలో ప్రతినెలా 40 పాఠశాలల చొప్పున ఈ శిక్షణను విస్తరించి, ప్రతి నెల చివరి వారంలో జిల్లా స్థాయిలో 'స్పోకెన్ ఇంగ్లీష్ ఛాంపియన్‌షిప్' పోటీలు నిర్వహిస్తామని వెల్లడించారు. విద్యార్థులు నలుగురిలో ధైర్యంగా మాట్లాడేలా, వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపేలా ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని వ్యాఖ్యానించారు. ముఖ్యంగా తరగతి గదిలో లేదా వేదికపై మాట్లాడటానికి వెనుకబడే విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అదనపు సమయాన్ని కేటాయించి, ప్రతి ఒక్కరిలోనూ ఆంగ్ల భాషా పరిజ్ఞానాన్ని పెంపొందించాలని, ఏ ఒక్క విద్యార్థినీ వదిలేయకూడదని స్పష్టం చేశారు. బోధనా ప్రక్రియను మరింత సులభతరం చేసేందుకు 'శిక్షా కోపైలట్' వంటి ఆధునిక సాంకేతిక పరికరాలు, స్క్రిప్టు మెటీరియల్స్ వీడియోలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ విద్యా సంవత్సరంలో ఈ ప్రాజెక్ట్‌ను ప్రతిష్టాత్మకంగా తీసుకుని, విద్యార్థుల ప్రగతి నివేదికలు సిద్ధం చేయాలని, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు సమన్వయంతో కృషి చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి సంబంధించిన స్పోకెన్ ఇంగ్లీష్ పుస్తకాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి, అకడమిక్ కో ఆర్డినేటర్లు లక్ష్మణ్, అజయ్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదాం తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.

**నిర్మల్, ఆగస్టు 11(తెలంగాణ వాణి ప్రతినిధి)**



కలెక్టరేట్ సమీపంలో గల ఈవీఎం గోదాం కేంద్రాన్ని సాధారణ తనిఖీల్లో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అన్ని రిజిస్టర్లను పరిశీలించారు. చేశారు. సీసీ కెమెరాల పనితీరు చూశారు. అగ్నిమాపక వ్యవస్థ పనితీరు తనిఖీ చేశారు. పోలీసు సిబ్బంది నిరంతరం సీసీ కెమెరాలు పర్యవేక్షణతో మెరుగైన భద్రతను నిర్వహించాలని తెలిపారు. పటిష్ట అగ్నిమాపక వ్యవస్థ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఈ తనిఖీలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, అగ్నిమాపక అధికారి శివాజీ, తహసిల్దార్ రాజు, అధికారులు స్వాతి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విపిఓ విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలి

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ .**

**ఆదిలాబాద్, ఆగస్టు : 11 ( తెలంగాణ వాణి ప్రతినిధి )**



వార్షిక తనిఖీల్లో భాగంగా మంగళవారం ఆదిలాబాద్ జిల్లాలోని ఉట్నూర్ పోలీస్ స్టేషన్, సర్కిల్ కార్యాలయాన్ని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పరిశీలించడం జరిగింది. మొదటగా జిల్లా ఎస్పీకి, ఎఎస్పీ రుత్విక్ సాయి కొట్టే ఐపీఎస్, ఉట్నూర్ సీఐ ఎం ప్రసాద్, ఎస్సై జి విజయ్ పూల మొక్క అందజేసి స్వాగతం పలకడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పోలీస్ స్టేషన్ ఆవరణను పరిశీలించి పరిశుభ్రతను కలిగి ఉండాలని పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల బాధ్యతగా వ్యవహరించి వారి సమస్యలను పరిష్కరించే దిశగా త్వరితగతిన సిబ్బందిని కేటాయించి పోలీసుల గౌరవం పెంచేలా విధుల నిర్వహణ చేపట్టాలని సూచించారు. సిబ్బందిచే ప్రత్యేకంగా డ్రిల్ నిర్వహించి ప్రతి శనివారం పరేడ్ నిర్వహించాలని శారీరక దృఢత్వం శారీరక వ్యాయామం ఆరోగ్యానికి కీలకమని తెలియజేశారు. తదుపరి పోలీస్ స్టేషన్ సిబ్బంది యొక్క కిట్ ఆర్టికల్స్, పోలీస్ స్టేషన్ సిబ్బంది కి కేటాయించిన పోలీసు సామాగ్రిని వస్తువులను వాటి నిర్వహణను పరిశీలించారు. పోలీస్ స్టేషన్లో దీర్ఘకాలికంగా ఉన్న వాహనాల స్థితిగతులు, వాటి కేసుల వివరాలు తెలుసుకుని పరిశీలించారు. అదేవిధంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో జిల్లా ఎస్పీ మొక్కను నాటి, పోలీస్ స్టేషన్ అంతటా పచ్చదనాన్ని పెంపొందించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఒక్క సిబ్బందికి జవాబుదారీతనం తప్పనిసరిగా ఉండాలని, విధులలో క్రమశిక్షణ నిజాయితీతో ఉంటూ జిల్లా పోలీసు కీర్తి ప్రతిష్టలను పెంచేలా విధుల నిర్వహణ చేపట్టాలని తెలిపారు. వర్టికల్స్ విధానాన్ని అమలు చేస్తూ ఎలాంటి పెండెన్సీ లేకుండా పూర్తి రికార్డులను నవీకరిస్తూ ఉండాలని తెలిపారు. తదుపరి రిసెప్షన్ సెంటర్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ బాధితుల ఫిర్యాదుల పై దర్యాప్తు పూర్తి చేసి సరైన సమయంలో న్యాయం చేపట్టాలని తెలిపారు. విలేజ్ పోలీస్ ఆఫీసర్ విధానాన్ని సక్రమంగా అమలు చేస్తూ సమాచార వ్యవస్థను పటిష్టం చేసుకోవాలని, ఎలాంటి అసాంఘిక కార్యకలాపాల సమాచారమైన క్షణాల వ్యవధిలో పోలీసులకు సమాచారం అందించేలా నిఘా వ్యవస్థను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. కేసుల దర్యాప్తు, కోర్టుల నందు పెండింగ్లో ఉన్న కేసుల వివరాలు, సమన్సు, వారెంట్లు పెండింగ్లో ఉన్న వాటిని సరైన సమయంలో పూర్తి చేయాలని తెలిపారు. స్టేషన్ రికార్డుల నిర్వహణ, దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న కేసుల దర్యాప్తు చేసి బాధితులకు న్యాయం చేసేలా కృషి చేయాలన్నారు. కోర్టు నందు శిక్షలు పడినప్పుడు బాధితులకు పోలీసు తరపున న్యాయం లభిస్తుందనే విషయాన్ని గుర్తు చేశారు. పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రి సమయాలలో గస్తీ నిర్వహిస్తూ ఆర్థిక నేరాలను అరికట్టే విధంగా విధుల నిర్వహణ చేపట్టాలన్నారు, రాత్రి సమయాలలో ఫింగర్ ప్రింట్ యంత్రం ద్వారా తనిఖీ నిర్వహిస్తూ అనుమానస్పద వ్యక్తుల వేలిముద్రలను సేకరించాలని సూచించారు. ఆర్థిక నేరాలు జరిగిన కేసులలో దర్యాప్తు పూర్తి దొంగలను పట్టుకొని, కేసుల నందు రికవరీ చేసి బాధితులకు సరైన న్యాయం చేపట్టాలని సూచించారు. అసంఘిక కార్యకలాపాలు, గంజాయి, గుడుంబా, గాంబ్లింగ్, ఓపెన్ డ్రింకింగ్, లాంటివి జరగకుండా అరికట్టాలని సూచించారు. మండల పరిధిలో శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా ముందస్తు సమాచారాన్ని తెలుసుకుంటూ, ప్రజారక్షణలో తమ వంతు పాత్ర పోషించాలని తెలిపారు. తదుపరి ఉన్నోడు సర్కిల్ కార్యాలయాన్ని పూర్తిగా పరిశీలించి రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించాలని సూచించారు. సర్కిల్ పరిధిలో నమోదైన కేసుల వివరాలను అడిగి తెలుసుకుని దర్యాప్తు పూర్తి చేసి బాధితులకు సమయంలో న్యాయం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఏఎస్పి రుత్వీక్ సాయి కొట్టే , ఉట్నూర్ సిఐ మడావి ప్రసాద్, ఉట్నూర్ ఎస్సై జి విజయ్, ఇంద్రవెల్లి ఎస్ఐ ఈ సాయన్న, ఎస్ఐ చిన్న గంగారం, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆగస్టు 31 వరకు కొత్త పింఛన్ల దరఖాస్తుల స్వీకరణ

**గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రత్యేక ఏర్పాట్లు: కలెక్టర్ రాజర్షి షా వెల్లడి**

**ఉట్నూర్, ఆగస్టు : 11 ( తెలంగాణ వాణి )**



ప్రభుత్వ ఆదేశాల మేరకు కొత్త పింఛన్ల కోసం ఈ రోజు నుంచి ఆగస్టు 31 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ రాజర్షిషా తెలిపారు.ఉట్నూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో చేయూత పథకం కింద నూతన దరఖాస్తుల స్వీకరణ, ఆన్లైన్ నవీకరణ ప్రక్రియను ఐటిడిఏ పీఓ మంద మకరందుతో కలిసి ఆయన పరిశీలించి అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీ కార్యదర్శులు, పట్టణ ప్రాంతాల్లో వార్డు ఆఫీసర్ల వద్ద దరఖాస్తు ఫారాలు అందుబాటులో ఉంచామని స్పష్టం చేశారు. వితంతు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, గీత కార్మికులు, చేనేత కార్మికులు, ఫైలేరియా బాధితులు మాత్రమే ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. అర్హులైనవారు దరఖాస్తు ఫారంతో పాటు రేషన్ కార్డు, ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతా, ఫొటో, బ్యాంక్ ఖాతాకు లింక్ అయిన మొబైల్ నంబర్ జతచేయాల్సి ఉంటుందన్నారు. వితంతు పింఛన్ల కోసం గ్రామ పంచాయతీ లేదా మున్సిపాలిటీ జారీ చేసిన మరణ ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా సమర్పించాలని, చేనేత, గీత కార్మికుల దరఖాస్తులను ఎక్సైజ్, హ్యాండ్లూమ్ శాఖల సమన్వయంతో పరిశీలిస్తామన్నారు. ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తి అయిన అనంతరం క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టి అర్హులకు పింఛన్ మంజూరు ప్రొసీడింగ్స్ అందజేస్తామని వివరించారు. దరఖాస్తు చేసుకోవడానికి సుమారు మూడు వారాల సమయం ఉన్నందున ప్రజలెవరూ కంగారు పడాల్సిన అవసరం లేదని కోరారు. గిరిజన ప్రాంతాల్లో పెసా మొబిలైజర్లు, కోఆర్డినేటర్ల ద్వారా ఆదివాసీలు, ఇతరులకు దరఖాస్తు ప్రక్రియలో పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ పరిశీలన కార్యక్రమంలో ఎంపీడీవో రైసుల్లా, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షిషా**

**ఆదిలాబాద్, ఆగస్టు : 11 ( తెలంగాణ వాణి ప్రతినిధి )**



యువత ప్రభుత్వం, ప్రముఖ సంస్థలు కల్పిస్తున్న ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకొని భవిష్యత్తును ఉజ్వలంగా తీర్చిదిద్దుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా పిలుపునిచ్చారు. స్థానిక మావల మండల కేంద్రంలోని నలంద డిగ్రీ కళాశాలలో తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్' (టాస్క్), జిల్లా యంత్రాంగం సంయుక్త ఆధ్వర్యంలో ప్రముఖ సంస్థ 'టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్' నేతృత్వంలో నిర్వహించిన క్యాంపస్ డ్రైవ్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గ్రామీణ, పట్టణ ప్రాంత అభ్యర్థులకు ప్రసిద్ధ సంస్థల్లో ఉద్యోగాలు సాధించేందుకు ఇటువంటి క్యాంపస్ డ్రైవ్‌లు ఎంతో దోహదపడతాయని అన్నారు. యువతకు లభించే ఉద్యోగావకాశాలను వదులుకోకుండా, లభించిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు ఉద్యోగాల్లో రాణించడానికి అవసరమైన శిక్షణ, మార్గదర్శకాలను జిల్లా యంత్రాంగం నిరంతరం అందిస్తుందని తెలిపారు. జిల్లాలో అందుబాటులో ఉన్న రీజనల్ టాస్క్ స్కిల్లింగ్ సెంటర్ ద్వారా ప్రాథమిక కోడింగ్, కమ్యూనికేషన్ స్కిల్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి పలు సాంకేతిక నైపుణ్యాలలో శిక్షణ పొందాలని కోరారు. శిక్షణ కావాల్సిన విద్యార్థులు జిల్లా ఉపాధి కల్పనాధికారిని లేదా టాస్క్ మేనేజర్‌ను సంప్రదించవచ్చని సూచించారు. సీబీఆర్టీ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులందరూ హైదరాబాద్‌లో జరిగే టీసీఎస్ ఇంటర్వ్యూలకు తప్పకుండా హాజరుకావాలని, ఇది మంచి కెరీర్ ఆరంభానికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ఏదైనా ఉద్యోగ అవకాశం వచ్చినప్పుడు మొదట అందులో చేరి అనుభవం సంపాదించాలని, ఆ తర్వాత నైపుణ్యాలు పెంచుకుంటూ ఉన్నత స్థానాలకు లేదా ఇతర రంగాలకు మారవచ్చని హితవు పలికారు. 2024, 2025, 2026 సంవత్సరాల్లో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు ఈ అవకాశాలు వర్తిస్తాయని తెలిపారు. భవిష్యత్తులోనూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు, ఐటీఐ విద్యార్థుల కోసం మరిన్ని ఉద్యోగ మేళాలను నిరంతరం నిర్వహిస్తామని, ఈ సమాచారాన్ని అర్హులైన మిత్రులు, బంధువులకు తెలియజేసి ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పనాధికారి మిల్కా, టాస్క్ మేనేజర్ సాయి, టిసిఎస్ ప్రతినిధులు శ్రవణ్, సాయి మణికంఠ, శీతల్, కళాశాల ప్రిన్సిపాల్ పున్నారావు, అధ్యాపకులు, వివిధ విభాగాల సిబ్బంది, ఉద్యోగార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న కర్రోల్ల చిన్న సాయన్న కు ఆర్థిక సహాయం

**ఎల్లారెడ్డి ఆగస్ట్ 11 తెలంగాణ వాణి ప్రతినిధి**



ప్రజల కష్టసుఖాల్లో తోడుగా నిలుస్తూ, అవసరమైన వేళల్లో వెంటనే స్పందించే నాయకత్వం ఎలా ఉండాలో మరోసారి నిరూపించారు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే శ్రీ మదన్ మోహన్. తాడ్వాయి మండలం, నందివాడ గ్రామానికి చెందిన కర్రోల్ల చిన్న సాయన్న అనారోగ్యంతో బాధపడుతూ అత్యవసర శస్త్రచికిత్స అవసరమని వైద్యులు సూచించారు. సాధారణ కుటుంబానికి చెందిన కర్రోల్ల చిన్న సాయన్న కుటుంబం ఇప్పటికే వైద్య ఖర్చులతో ఆర్థికంగా చితికిపోయి తీవ్ర ఆందోళనలో పడింది. కుటుంబ సభ్యులు ఆశ్రయించడానికి మార్గం లేక ఎమ్మెల్యే మదన్ మోహన్ ని సంప్రదించారు.విషయం తెలిసిన వెంటనే స్పందించిన ఎమ్మెల్యే, ఆలస్యం చేయకుండా ?3,00,000 రూపాయల ఎల్.ఓ.సి ఆర్థిక సహాయం చేయించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఆర్థిక సహాయం అందడంతో కర్రోల్ల చిన్న సాయన్న చికిత్సకు మార్గం సుగమమైంది. ఇలాంటి క్లిష్ట సమయంలో మా కుటుంబానికి దేవుడిలా నిలిచారు అంటూ కర్రోల్ల చిన్న సాయన్న గారి కుటుంబ సభ్యులు భావోద్వేగంతో ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ ప్రజలు కూడా ఎమ్మెల్యే తక్షణ స్పందనను ప్రశంసించారు.

## మేరు సంఘం ఆధ్వర్యంలో సంత్ నాందేవ్ మహారాజ్ పుణ్య తిథి వేడుకలు

**బాన్సువాడ ఆగస్ట్ 11 తెలంగాణ వాణి ప్రతినిధి**



మేరు కుల గురువు పండరీపురం విటలేశ్వరుని అగ్రేసర భక్తుడు శ్రీ సంత్ శిరోమణి నాందేవ్ మహారాజ్ వారి 676 వ పుణ్య తిథి కార్యక్రమం మంగళవారం రోజు మేరు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో మేరు సంఘంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కిష్టాపూర్ రాములు మహారాజు ఆధ్వర్యంలో వార్కారి భజన చేయడం జరిగింది. అనంతరం గులాల్ పూజ అభిషేకం శ్రీరామ నామ దేవుని సంక్షిప్త జీవనగాత ప్రసాదం వితరణ మహా అన్నదాన ప్రసాదం నిర్వహించడం జరిగింది. సంత్ నాందేవ్ మహారాజ్ పండరీపురంలో గుడిమెట్ల పైన ఆషాడ శుక్ల త్రయోదశి నాడు సమాధి చెందారని. విఠలేశ్వరునిపై వేల అభంగాలు సిక్కు భాషలో 65 అబంగాలు రాసి వారికి కూడా గురువయ్యారని నాందేవ్ మారాజు గొప్ప సంఘసంస్కర్త షింపి మేరు కులంలో పుట్టిన గొప్ప మానవతావాదని మేరు సంఘం మండల అధ్యక్షుడు వీటూరి హనుమాన్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేరు సంఘ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## సెన్సస్ హ్యాండ్ బుక్ రూపకల్పనకు తగిన సమాచారం అందించాలి

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.**

**నిర్మల్, ఆగస్టు 11(తెలంగాణ వాణి ప్రతినిధి)**



జిల్లా సెన్సస్ హ్యాండ్ బుక్ రూపకల్పనకు శాఖల వారిగా సంబంధిత సమాచారం అందించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మంగ ళవారం సాయంత్రం జిల్లా సెన్సస్ హ్యాండ్ బుక్ రూపకల్ప నకు సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ, జిల్లాలోని జనాభా, అక్షరాస్యత, భౌగోళిక పరిస్థితులు, విద్య, వైద్యం, మౌలిక వసతులు, పారిశుద్ధ్యం, వివిధ ప్రభుత్వ శాఖల వారీగా లభ్యమయ్యే సమాచారాన్ని అత్యంత ఖచ్చితత్వంతో సేకరించాలని చెప్పారు. భవిష్యత్తులో జిల్లా సమగ్ర అభివృద్ధికి, ప్రభుత్వ సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలుకు, భౌగోళిక, సంస్కృతిక అంశాల్లో అభివృద్ధికి ఈ సెన్సస్ హ్యాండ్ బుక్ ప్రామాణికంగా ఉపయోగపడుతుందని అన్నారు. ప్రణాళిక, రెవెన్యూ, పంచాయతీ రాజ్, విద్య, వైద్యా రోగ్య, తదితర శాఖల అధికారులు సమన్వయంతో నిర్ణీత గడువులోగా నివేదికలను సమర్పించాలని ఆదేశిం చారు. వివరాల సేకరణలో ఎలాంటి తప్పులకు తావు ఉండకూడదు అన్నారు. సేకరించిన సమాచారాన్ని క్షేత్రస్థాయిలో పునఃపరిశీలించిన తర్వాతే నివేదికలో పొందుపరచాలని తెలి పారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, సిపివో గంగారెడ్డి, ఆర్డీవో దేవీదాస్, ఇతర అధికా రులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కలకు ఇందిరమ్మ ఇళ్లతో భరోసా



**ఎల్లారెడ్డి, ఆగస్టు 11 (తెలంగాణ వాణి ప్రతినిధి):**

ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశాల మేరకు ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని 1, 7, 12వ వార్డుల్లో ఇందిరమ్మ ఇళ్లకు ఎంపికైన లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్, వైస్ చైర్మన్ మత్తమాల భాగ్యవతి, వార్డు కౌన్సిలర్లు, కమిషనర్ జె. జగ్జీవన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. అర్హులైన పేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుని ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు. నిర్మాణ పనులకు అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జై జగ్జీవన్ మరియు అధికారులు, సిబ్బంది, పి ఏ సి ఎస్ వైస్ చైర్మెన్ ప్రశాంత్ గౌడ్ కౌన్సిలర్స్ తిరుపతి, రఫీక్, విద్యాసాగర్, గఫార్,సిద్ధి శ్రీధర్, చంద్రయ్య, శంకర్, దశరథ్, లక్ష్మీ శివానంద్ ప్రజాప్రతినిధులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు

## మహిళలకు స్వయం ఉపాధి శిక్షణ

### భైంసాలో టైలరింగ్, జ్యూట్ బ్యాగుల తయారీ శిక్షణ కేంద్రం ప్రారంభం



**నిర్మల్ - భైంసా: ఆగస్టు 11 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
మహిళలు స్వయం ఉపాధి పొందుతూ ఆర్థికంగా ఎదగాలని మున్సిపల్ చైర్మన్ తుమొల్ల దత్తాత్రి అన్నారు.భైంసా పట్టణంలో మెప్మ,ఈడిఐఐ సంస్థల ఆధ్వర్యంలో ఎస్ఎచ్ జి మహిళా సంఘాల సభ్యుల కోసం ఏర్పాటు చేసిన టైలరింగ్, జ్యూట్ బ్యాగుల తయారీ శిక్షణ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ తుమొల్ల దత్తాత్రి మాట్లాడుతూ మహిళలు శిక్షణను సద్వినియోగంచేసుకుని నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు.టైలరింగ్,జ్యూట్ బ్యాగుల తయారీ ద్వారా ఇంటి వద్దనే ఉపాధి పొందడంతో పాటు భవిష్యత్‌లో చిన్నతరహా వ్యాపారాలు ఏర్పాటు చేసుకోవచ్చని తెలిపారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ ప్రవీణ్, మెప్మ టీఎంసీ దత్తాత్రి, సిఓ లు వెంకటేష్, ముజామ్మిల్,మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాల బలోపేతమే ప్రభుత్వ లక్ష్యం

### మంజ్రిలో వీఓ మహిళా సమైక్య సంఘ భవన నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్





**నిర్మల్ - భైంసా: ఆగస్టు 11 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
మహిళలు ఆర్థికంగా,సామాజికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వాలు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నాయని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు.భైంసా మండలం మంజ్రి గ్రామంలో వీఓ మహిళా సమైక్య సంఘ భవన నిర్మాణ పనులకు ఆయన భూమిపూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళా సంఘాలు గ్రామీణ ప్రాంతాల్లో మహిళల ఆర్థిక స్వావలంబనకు కీలకంగా పనిచేస్తున్నాయని తెలిపారు.మహిళా సంఘాల కార్యకలాపాలకు వీఓ మహిళా సమైక్య సంఘ భవనం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు.మహిళలకు మరిన్ని అవకాశాలు కల్పిస్తూ వారి ఆర్థిక,సామాజిక అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.భవన నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో,నిర్ణీత సమయంలో వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. నిర్మాణంలో ఎలాంటి నాణ్యతా లోపాలకు తావులేకుండా పనులను పర్యవేక్షించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావ్ పటేల్,ప్రజాప్రతినిధులు, మండల సీనియర్ నాయకులు, అధికారులు, మహిళా సంఘాల సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో మృతి చెందిన కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సాయం

**ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా మోహన్‌రావ్ పటేల్ ప్రజా ట్రస్ట్**



**నిర్మల్ - ముధోల్: ఆగస్టు 11(తెలంగాణ వాణి ప్రతినిధి)**
ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలుస్తూ మోహన్‌రావ్ పటేల్ ప్రజా ట్రస్ట్ తన సేవా కార్యక్రమాలను కొనసాగిస్తోంది. నిర్మల్ జిల్లా ముధోల్ మండల కేంద్రానికి చెందిన ముద్దుల సాయినాథ్ ఇటీవల విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యుడు,ప్రజా ట్రస్ట్ చైర్మన్ భోస్లే మోహన్‌రావ్ పటేల్ సాయినాథ్ కుటుంబాన్ని పరామర్శించారు.కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు.బాధిత కుటుంబానికి తనవంతు అండగా నిలవాలనే ఉద్దేశంతో మోహన్‌రావ్ పటేల్ ప్రజా ట్రస్ట్ తరఫున సాయినాథ్ భార్య ముద్దుల అంజలికి రూ.10,000 ఆర్థిక సహాయాన్ని చెక్కు రూపంలో గ్రామస్థుల సమక్షంలో అందజేశారు.ఈ సందర్భంగా మోహన్‌రావ్ పటేల్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు అండగా నిలవడం,వారికి అవసరమైన సమయంలో సహాయం అందించడం తమ ట్రస్ట్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. బాధిత కుటుంబానికి భవిష్యత్తులోనూ అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ హిజదొద్దీన్,మాజీ ఎంపీపీ సుభాష్ జాదవ్,వార్డు సభ్యుడు పోతన్న,మండల నాయకులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా చినుకని మల్లేశం యాదవ్



**చౌటుప్పల్, ఆగస్టు 11(తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి)**
చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామానికి చెందిన చినుకని మల్లేశం యాదవ్‌ను భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించారు. ఈ మేరకు జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు పిట్టల శ్రీనివాస్ ముదిరాజ్ సోమవారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు.పార్టీ బలోపేతానికి, ఓబీసీ వర్గాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని మల్లేశం యాదవ్‌ను శ్రీనివాస్ ముదిరాజ్ కోరారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి మల్లేశం యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేస్తూ ఓబీసీ వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

# చేయూత పించన్లలో వికలాంగులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి

**జిల్లా కలెక్టర్‌కు కమిటీ వినతి**

**వనపర్తి: ఆగస్టు 11, (తెలంగాణ వాణి ప్రతినిధి)**
వనపర్తి జిల్లాలో పింఛన్ పొందుతూ మరణించిన వికలాంగుల స్థానంలో వారి భార్యలకు వెంటనే పింఛన్ మంజూరు చేయాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి వనపర్తి జిల్లా కమిటీ డిమాండ్ చేసింది.ఈ మేరకు వికలాంగుల హక్కుల పోరాట సమితి వనపర్తి జిల్లా అధ్యక్షులు మకాం శ్రీనివాసులు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ కి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో వేలాది మంది వికలాంగులు ప్రభుత్వ పింఛన్ సహాయంతో తమ కుటుంబాలను పోషించుకుంటున్నారని తెలిపారు. అయితే పింఛన్ పొందుతున్న వికలాంగులు మరణించిన సందర్భంలో, వారి భార్యలకు భర్త స్థానంలో వెంటనే పింఛన్ మంజూరు చేసే విధానం లేకపోవడంతో అనేక వికలాంగుల కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఇతర



వర్గాల్లో పింఛన్ పొందుతున్న వ్యక్తులు మరణించినప్పుడు, అర్హత ఉన్న వారి భార్యలకు పింఛన్ అందించే అవకాశం కల్పిస్తున్నట్లుగానే, వికలాంగులు మరణించిన సందర్భంలో వారి భార్యలకు కూడా భర్త స్థానంలో వెంటనే పింఛన్ మంజూరు చేయాలని కోరారు.వికలాంగుడి మరణంతో కుటుంబానికి ప్రధాన ఆర్థిక ఆధారం కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని, ముఖ్యంగా వితంతువులైన భార్యలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అందువల్ల ప్రభుత్వం మానవతా దృక్పథంతో ప్రత్యేక నిర్ణయం తీసుకుని, మరణించిన వికలాంగుల భార్యలకు పింఛన్ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా ప్రభుత్వం నూతనంగా మంజూరు చేయనున్న చేయూత పింఛన్లలో వికలాంగుల భార్యలకు మొదటి ప్రాధాన్యత కల్పించి, వారి కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఈ సమస్యపై జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా స్పందించి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వికలాంగుల కుటుంబాలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి వనపర్తి జిల్లా కమిటీ విజ్ఞప్తి చేసింది.ఈ కార్యక్రమంలో నాయకులు ప్రభు స్వామి, రేణుక, ఉమా, మహనీయుల ఉత్సవ కమిటీ చైర్మన్ గంధం నాగరాజు, ఎమ్మార్పీఎస్ నాయకులు కొమ్ము చెన్నకేశవులు మాదిగ, మీసాల నాగరాజు మాదిగ, బచ్చలకూర పరమేష్ మాదిగ, అజయ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## పటాన్‌చెరు నియోజకవర్గం TUWJ--IJU నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

### జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి సంఘటితంగా పనిచేయాలి: ఎంఏ ఫైజల్

**పటాన్‌చెరు ఆగస్టు 11 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం జర్నలిస్టులంతా ఐక్యంగా, సంఘటితంగా పనిచేయాల్సిన అవసరం ఉందని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్--ఐజేయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎంఏ ఫైజల్ అన్నారు. రామచంద్రాపురంలోని లక్ష్మీ గార్డెన్‌లో పటాన్‌చెరు నియోజకవర్గ **TUWJ--IJU** విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఫైజల్ మాట్లాడుతూ.. 70 ఏళ్ల చరిత్ర కలిగిన **TUWJ--IJU** క్రమశిక్షణకు మారుపేరుగా నిలుస్తోందన్నారు. జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు, బస్సు పాస్‌ల సౌకర్యం కల్పించడంలో యూనియన్ కీలక పాత్ర పోషించిందని తెలిపారు. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్ కార్డులు అందేలా కృషి చేస్తామని, జర్నలిస్టుల ఆరోగ్య భద్రత, హక్కుల పరిరక్షణకు యూనియన్ అండగా ఉంటుందని చెప్పారు. జిల్లా అధ్యక్షుడు యాదగిరి మాట్లాడుతూ జర్నలిస్టుల గౌరవం, భద్రత, హక్కుల కోసం అవసరమైన సమయంలో అందరూ సంఘటితంగా గొంతెత్తాలని పిలుపునిచ్చారు. జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ మాట్లాడుతూ పటాన్‌చెరు జర్నలిస్టుల సహకారంతోనే తాను జిల్లా స్థాయికి ఎదిగానని, సంఘం బలోపేతానికి శాయశక్తులా కృషి చేస్తానని అన్నారు. సమావేశానికి ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా



కార్యదర్శి చెన్న బసవేశ్వర్ అధ్యక్షత వహించారు. జిల్లా నాయకులు ఆసీఫ్, శ్రీనాథ్, శ్రీనివాస్ రెడ్డి, భూపాల్ రెడ్డి, సంతోష్, మజీద్, శ్రీనివాస్, ఆరీఫ్, సిద్దిఖ్, ఈశ్వర్ చౌహాన్ తదితరులు పాల్గొన్నారు. నూతన కార్యవర్గం అనంతరం పటాన్‌చెరు అసెంబ్లీ **TUWJ--IJU** నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడు: పత్తి నర్సింహా ప్రధాన కార్యదర్శి: యాదగిరి సలహాదారులు: కాశీపతి, సులేమాన్, రామారావు ఉపాధ్యక్షులు: విఠల్, నగేష్, శివకుమార్, జెమిని రాజు, రమేష్, జీవరత్నం జాయింట్ సెక్రటరీలు: వేణు, ప్రభాకర్, శ్రీనివాస్, కోటేష్, శివాజీ ఆర్గనైజింగ్ సెక్రటరీలు: ఆంజనేయులు, గాండ్ల మహేష్, వివేక్, రాజుకోశాధికారి: శ్రీనివాస్ రెడ్డిఈసీ మెంబర్లు: శ్రీనివాస్, శంకర్, శేఖర్, మహేందర్ గౌడ్, సిద్దు, శ్రీనివాస్, రాజశేఖర్, ప్రదీప్ రెడ్డి, విజయ్, నాయుడు నూతన కార్యవర్గానికి రాష్ట్ర, జిల్లా నాయకులతో పాటు తోటి జర్నలిస్టులు శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రతి ఒక్కరూ రాజ్యాంగ హక్కులు, బాధ్యతలను తెలుసుకోవాలి

### వరంగల్ పోలీస్ కమిషనర్ శ్వేత, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి.

**హనుమకొండ, ఆగస్టు 11, (తెలంగాణ వాణి టౌన్)**
రాజ్యాంగం కల్పించిన హక్కులతో పాటు పౌరులుగా మన బాధ్యతలను కూడా ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ భాయ్ పాయి అన్నారు. హనుమకొండ లోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ వరంగల్ ఫీల్డ్ కార్యాలయం ఆధ్వర్యంలో 'హర్ ఘర్ తిరంగా' పై రెండు రోజుల ఇంటిగ్రేటెడ్ కమ్యూనికేషన్ అండ్ ఔట్రీచ్ ప్రోగ్రాం , ఫోటో ఎక్సిబిషన్ ను పోలీస్ కమిషనర్, జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఫోటో ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన అనంతరం వరంగల్ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ తరుణ్ కుమార్ బోడా సీబీసీ రూపొందించిన జాతీయ పతాకం యొక్క ప్రస్థానం, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల పై ఫోటో ఎగ్జిబిషన్‌లోని అంశాలను వివరించారు.
అనంతరం విద్యార్థులను ఉద్దేశించి హనుమకొండ జిల్లా కలెక్టర్, వరంగల్ పోలీస్ కమిషనర్ లు ప్రసంగిస్తూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం, రాజ్యాంగ విలువలను కాపాడటంతో పాటు దేశ అభివృద్ధిలో యువత క్రియాశీలకంగా భాగస్వాములు కావాలని సూచించారు. మన రాజ్యాంగంలో రాసుకున్న హక్కులు, బాధ్యతలు ఏవైతే ఉన్నాయో పౌరులుగా మన బాధ్యత ఏంటి అనేవి ఇలాంటి కార్యక్రమాలు మనకి గుర్తు చేస్తాయన్నారు. ఎప్పుడూ మనం హక్కుల కోసం పోరాడడం అనేది ఒక నాణేనికి ఒక వైపు మాత్రమే. ఇంకోవైపు మన బాధ్యత ఏముంది అనేది తప్పనిసరిగా తెలుసుకోవాలన్నారు. మనకి దక్కిన స్వాతంత్ర్యానికి మనం గౌరవం, విలువ ఇస్తూ, భవిష్యత్తు తరాలకి ఎటువంటి సమాజాన్ని అందిస్తామో అనేది మనపైనే ఆధార పడి ఉంటుందన్నారు. దేశాభివృద్ధి, భవిష్యత్తు యువతపైనే ఆధారపడి ఉందన్నారు. మిమ్మల్ని మీరు ఎలా మలుచుకుంటారు అనేది మీ చేతుల్లోనే ఉంటుందని యువతను ఉద్దేశించి అన్నారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ కేంద్ర సమాచార మరియు ప్రసార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. అలాగే క్విజ్, వక్తృత్వ, వ్యాసరచన పోటీలలో విద్యార్థులు చాలామంది ఉత్సాహంగా పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని పేర్కొన్నారు. భారత స్వాతంత్ర్య పోరాటం, స్వాతంత్ర్యం కోసం





జరిగిన త్యాగాలు, పోరాటాల జ్ఞాపకాలు ఎప్పటికీ గుర్తుంచుకోవాలన్నారు. స్వతంత్ర భారతదేశంలో జన్మించడం మన అదృష్టం అని అన్నారు. ఇంత గొప్ప ప్రజాస్వామ్య వ్యవస్థను వారసత్వంగా పొందడం మనకు లభించిన గొప్ప అవకాశమని తెలిపారు. మన రాజ్యాంగాన్ని పొందడం మన అదృష్టం అని పేర్కొన్నారు. ప్రాథమిక హక్కులు, ప్రాథమిక విధులు మనకు ఉన్నాయని అన్నారు. దేశ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం ఆగస్టు 15వ తేదీని, జనవరి 26వ తేదీని ఎంతో ఘనంగా జరుపుకుంటామని, ఇలాంటి కార్యక్రమాలను కూడా ప్రతి సంవత్సరం స్వాతంత్ర్యం వెనుక ఎంతటి కృషి, త్యాగం, పోరాటం దాగి ఉందో మనం ఎప్పటికీ మరచిపోకూడదనే ఉద్దేశంతో నిర్వహిస్తుంటామని అన్నారు. మనం ఈరోజు చూస్తున్న జాతీయ పతాకం ఒక్క రోజులో రూపుదిద్దుకున్నది కాదు అని దాని వెనుక ఎన్నో సంవత్సరాల కృషి, ఎన్నో పోరాటాలు ఉన్నాయని తెలిపారు. మనం పొందిన స్వేచ్ఛను, మనకు లభించిన ఈ ప్రజాస్వామ్య వ్యవస్థను ఎంతో కృతజ్ఞతతో గుర్తుంచుకోవాలని అన్నారు. మనకు లభించిన ఈ స్వేచ్ఛను కాపాడుకోవడంతో పాటు, భవిష్యత్ తరాలకు మరింత బలమైన ప్రజాస్వామ్యాన్ని అందించేందుకు మన వంతు కృషి చేయాలన్నారు. కేంద్ర సమాచార శాఖ ఆద్వర్యం లో నిర్వహించిన 'హర్ ఘర్ తిరంగా' పై పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారని అన్నారు. విద్యార్థులలో దేశం పట్ల బాధ్యత పెంపొందించటానికి ఇటువంటి కార్యక్రమాలు అవసరం అన్నారు. ఈ కార్యక్రమం లో కళా బృందాలు 'హర్ ఘర్ తిరంగా' పై ప్రదర్శించిన యక్షగానం విద్యార్థులను ఆకట్టుకుంది. క్విజ్, వక్తృత్వ, వ్యాసరచన పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పోలీస్ కమిషనర్, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు .

## దేవాదుల నీటి నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

- సాగునీరు, తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలి
- ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**హసన్ పర్తి ఆగస్టు 11 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
హనుమకొండ జిల్లా చింతగట్టులోని చీఫ్ ఇంజనీర్ కార్యాలయంలో దేవాదుల ప్రాజెక్టు నీటి నిర్వహణ, వినియోగంపై మంగళవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి,యశస్విని రెడ్డి, సత్యనారాయణ, కేఆర్ నాగరాజు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో తాగునీటి ఎత్తిపోతలు, పంపుహౌస్‌ల పనితీరు, రిజర్వాయర్ల నీటి నిల్వలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.రైతులకు అవసరమైన సాగునీటిని కాలువల ద్వారా అందించాలని, ముఖ్యంగా పర్వతగిరి రిజర్వాయర్ నుంచి నీటిని



విడుదల చేయాలని కోరారు. సౌత్, లెఫ్ట్ కెనాల్స్ ద్వారా 15 రోజుల పాటు నిరంతరాయంగా నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకుని రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ అంజిరెడ్డి, గోదావరి చొరవతో ఇక్రిశాట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఊరట

**రామచంద్రాపురం ఆగస్టు 11 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
సంగారెడ్డి జిల్లా రామచంద్రపురంలోని ఇక్రిశాట్‌లో దశాబ్దాలుగా చాలీచాలని వేతనాలతో ఇబ్బందులు పడుతున్న సుమారు 300 మంది ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది.ఉద్యోగులు తమ సమస్యలను ఎమ్మెల్సీ అంజిరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి సంబంధిత ఏజెన్సీ యాజమాన్యంతో పాటు కేంద్ర, రాష్ట్ర కార్మిక శాఖ అధికారులతో చర్చలు జరిపారు. బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి సహకారంతో ఉద్యోగులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టారు.చర్చల ఫలితంగా నెలవారీ ఉద్యోగులకు నెలకు రూ.1,500 వేతన పెంపు, దినసరి వేతన కార్డు (బిల్ల)పై పనిచేసే ఉద్యోగులకు రోజుకు రూ.50 పెంపుతో పాటు ఏడాదికి 18 సెలవులు మంజూరు చేయడానికి యాజమాన్యం అంగీకరించింది. మంగళవారం రామచంద్రపురంలోని ఎమ్మెల్సీ అంజిరెడ్డి నివాసంలో పెద్ద సంఖ్యలో ఇక్రిశాట్ ఉద్యోగులు సమావేశమై అంజిరెడ్డి, గోదావరికి కృతజ్ఞతలు తెలిపారు. సమస్య పరిష్కారం కావడంతో ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమం లో జిల్లా జనరల్ సెక్రటరీ రాజశేఖర్ రెడ్డి, బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు మల్లెపల్లి రాజేందర్ రెడ్డి, బీజేపీ తెల్లాపూర్ డివిజన్ సీనియర్ నాయకులు శంషాబాద్ రాజు, జిల్లా బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గునారు.

## కాల్వొడ్డు అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**చిలుకూరు, ఆగస్టు 11 (తెలంగాణ వాణి):**
శ్రీ కాల్వొడ్డు అభయాంజనేయ స్వామి దేవాలయంలో మంగళ వారం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఉదయం నుంచే భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు ఆలయ అర్చకులు చింపాపట్నం రజనీకాంత్ ఆచార్య ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక సింధూరాభిషేకం, ఆకుపూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. లయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కొడారు వెంకటేశ్వర్లు, వీరభద్రం, కట్టెకోల చంద్రయ్య, బొబ్బా సమ్మిరెడ్డి, మాదారపు లక్ష్మయ్య, శ్రీనివాసరావు, కమిటీ సభ్యు లు, అన్నప్రసాదం నిర్వాహకులు రోజా భవానీ, మంగమ్మ, పద్మ, లావణ్య, సావిత్రి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అఖండ మహా మృత్యుంజయ యాగం



**చౌటుప్పల్, ఆగస్టు 11(తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి)**
లోక కళ్యాణం కోసం చౌటుప్పల్ లోని శ్రీ సోమనాథ క్షేత్రంలో అఖండ మహా మృత్యుంజయ యాగం మంగళవారం ఘనంగా నిర్వహించారు. వేదమూర్తులచే శాస్త్రోక్తంగా యాగం నిర్వహించి పూర్ణాహుతి సమర్పించారు. సమృద్ధిగా వర్షాలు కురవాలని, ప్రజలు ఆయురారోగ్యాలతో ప్రశాంతంగా జీవనం సాగించాలని ఆకాంక్షిస్తూ శ్రీ సోమనాథ మహర్షికి, మహా శివుడికి పూజలు నిర్వహించారు. మహర్షికి హారతి పట్టి భజనలు చేశారు. మనోయోగ సాధన చేసినవారికి ఆయురారోగ్యాలు లభిస్తాయని వివరించారు. హాజరైన భక్తులందరికీ అన్న ప్రసాదం వితరణ చేశారు. శ్రీ సోమనాథ క్షేత్రం చౌటుప్పల కమిటీ అధ్యక్షుడు బడుగు నరసింహ, కార్యనిర్వాహక అధ్యక్షుడు అప్పిడి రామ్ రెడ్డి, ఉపాధ్యక్షుడు సుభాష్ చారి, కార్యదర్శి గట్టు ప్రభాకర్, కోశాధికారి ఊర కృష్ణమూర్తి భక్తులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ నూతన కమిటీ ప్రమాణస్వీకారం



**చౌటుప్పల్, ఆగస్టు 11(తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి)**
చౌటుప్పల్ భవానీ నగర్‌లోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని మంగళవారం ఆలయ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలసి ముఖ్య అతిథిగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి గురుస్వామి మాట్లాడుతూ త్వరలో జరగబోయే ప్రమాణ స్వీకార మహోత్సవానికి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ పురపాలక వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, కో–ఆప్షన్ సభ్యులు పస్తం గంగ రాములు, నూతనంగా ఎన్నికైన ధర్మకర్తలు వర్కల రవి గౌడ్, ఆవుల యేసు యాదవ్, దాడి యశ్వంత్ రెడ్డి, గగులోతు అరుణ నాయక్, బొబ్బిళ్ళ సామ్రాట్ తదితరులు పాల్గొన్నారు.

## భూగర్భ జల సంరక్షణకు జలసిరి:

### - ధర్మోజిగూడెం సర్పంచ్ జువ్వి నర్సింహ్మా



**చౌటుప్పల్, ఆగస్టు 11(తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి)**
భూగర్భ జల సంరక్షణ కోసమే జలసిరిలో భాగంగా ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టామని ధర్మోజిగూడెం సర్పంచ్ జువ్వి నర్సింహ్మ అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జలసిరి కార్యక్రమంలో భాగంగా బుధవారం ఇంకుడు గుంతకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షపు నీరు వృధా కాకుండా, భూగర్భంలోకి వెళ్లేందుకు ఇంకుడు గుంతలు దోహదపడతాయన్నారు. వర్షపు నీటిని నిల్వ చేసేందుకు వీలుగా, నీటి మట్టాల పెంపుదలకు ఇంకుడు గుంతలు ప్రాముఖ్యత వహిస్తాయన్నారు. భూగర్భంలో నీటిమట్టం పెంపొందించడం ఇంకుడు గుంతలతోనే సాధ్యమవుతుందన్నారు. గ్రామంలో సాధ్యమైనంత వరకు ఇంకుడు గుంతలు నిర్మించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సామిడి సంధ్య, ఐతరాజు శారద, రాచకొండ భార్గవ్, జీడిముద్ల శోభ, గునుగంటి వెంకటేశం, పంచాయతీ కార్యదర్శి సుధాకర్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కిట్స్ వరంగల్‌లో విద్యార్థులకు నిపుణుల అవగాహన ప్రసంగాలు

### మూడు అంశాలపై ఇంటరాక్టివ్ సెషన్లు విజయవంతం



**హసన్ పర్తి ఆగస్టు 11(తెలంగాణ వాణి ప్రతినిధి)**
కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (కిట్స్ వరంగల్)లో 2026–27 విద్యా సంవత్సరానికి కొత్తగా చేరిన బీటెక్ ప్రథమ సంవత్సరం విద్యార్థుల కోసం స్టూడెంట్ ఇండక్షన్ ప్రోగ్రామ్ లో భాగంగా మూడు ఇంటరాక్టివ్ సెషన్లు నిర్వహించారు. డీన్ అకడమిక్ అఫైర్స్ కార్యాలయం ఆధ్వర్యంలో ఆగస్టు 11 నుంచి 14 వరకు ఈ కార్యక్రమాలు కొనసాగ నున్నాయి. కిట్స్ పూర్వ విద్యార్థి, మైక్రాన్ టెక్నాలజీస్ గ్రాఫిక్స్ ఆర్కిటెక్ట్ కె. హరీశ్వర్ రెడ్డి 'ప్రథమ సంవత్సరం నుంచి పరిశ్రమ వరకు' అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎన్ఐటీ వరంగల్ కెమికల్ ఇంజినీరింగ్ ప్రొఫెసర్ డాక్టర్ కె. ఆనంద్ కిషోర్ సార్వత్రిక మానవ విలువలు, సమాజం––సుస్థిర జీవనం పై ప్రసంగించారు. ప్రముఖ మనస్తత్వవేత్త బారుపాటి గోపి సానుకూల దృక్పథం, ఏకాగ్రత, ఒత్తిడి నిర్వహణ, ఆత్మవిశ్వాసం, పరస్పర సంబంధాలు, సంఘర్షణల పరిష్కారం తదితర అంశాలపై విద్యార్థులకు సూచనలు చేశారు. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తమ భవిష్యత్ కెరీర్‌కు అవసరమైన ఉత్తమ విధానాలను ఆచరించాలని సూచించారు. అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందిని కళాశాల చైర్మన్ కెప్టెన్ వి. లక్ష్మీకాంత రావు, కోశాధికారి పి. నారాయణరెడ్డి, అడిషనల్ సెక్రటరీ వి. సతీష్ కుమార్ అభినందించారు .కార్యక్రమాల్లో డీన్ అకడమిక్ అఫైర్స్ ప్రొఫెసర్ ఎస్.నరసింహారెడ్డి, విభాగాధిపతులు, డీన్లు, అధ్యాపకులు, విద్యార్థి ప్రతినిధులు పాల్గొన్నారు.

## అమ్మవారి ఒడిబియ్యం అన్నసంతర్పణ కార్యక్రమంలో పాల్గొన్న కొలుకుల జైహింద్

**కుత్బుల్లాపూర్ ఆగస్టు 11 (తెలంగాణ వాణి)**
రోడా మేస్త్రి నగర్ డివిజన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ లోని అమ్మవారి ఆలయంలో బోనాల పండుగ సందర్భంగా భక్తులు సమర్పించిన ఒడి బియ్యం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బి.ఆర్.ఎస్ నాయకులు కొలుకుల జైహింద్.పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు నిర్వహించిన ఒడి బియ్యం అన్న ప్రసాద కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం జైహింద్ మాట్లా డుతూ అమ్మవారి ఆశీస్సులతో బస్తీ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. తెలంగాణ సాంప్రదాయంలో అమ్మవారి బోనాల పండుగ ఉత్సవాలు ఎంతో ప్రసిద్ధిగాంచినవని అన్నారు. ఈ కార్యక్రమంలో నరసింహ, నర్సింగ్, సంతోష్, మురళి, ప్రభాకర్, నాగరాజు, యాదగిరి, విగ్నేష్, సీతారాములు, ఖయ్యూం, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.



# గర్భిణీ స్త్రీలకు అవగాహన సదస్సు



**చౌటుప్పల్, ఆగస్టు 11 (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి)**
చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలో తంగడపల్లి రోడ్డు లో గల కళాశ్రీ ఫంక్షన్ హాల్ నందు మంగళవారం లైన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల సేవ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. లైన్స్ క్లబ్ చౌటుప్పల సేవా అధ్యక్షులు ఎండి అత్ హర్ పాషా అధ్యక్షత వహించగా డాక్టర్ వై సూర్యశ్రీ, డాక్టర్ ప్రశాంతి రెడ్డి, డాక్టర్ అవ్వరు శ్రీనివాస్ ప్రసాద్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించడానికి గర్భిణీ స్త్రీలు తమ ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని గర్భధారణ సమయంలో క్రమం తప్పకుండా వైద్యుల సూచనలు మేరకు పరీక్షలు చేయించుకోవడంతో పాటు పౌష్టిక ఆహారం తీసుకోవాలని అన్నారు. ఆహారంలో ఐరన్, పోలిక్ యాసిడ్, కాల్షియం వంటి మందులను వైద్యుల సూచనల ప్రకారం వాడాలని కోరారు. గర్భిణీ స్త్రీలకు పరిశుభ్రమైన త్రాగునీరు, పోషకాహారం, తగిన విశ్రాంతి మరియు పరిశుభ్రమైన వాతావరణం ఎంతో అవసరమని తెలియజేశారు. అధిక రక్తపోటు, రక్తస్రావం, తీవ్రమైన తలనొప్పి, కాళ్లు అధికంగా వాపు, చూపు మస్కబారడం లేదా బిడ్డ కదలికలు తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తే ఆలస్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని కోరారు. ప్రతి గర్భిణి కి సురక్షితమైన గర్భాదరణ ఆరోగ్యకరమైన ప్రసవం మరియు తల్లి బిడ్డ ఆరోగ్యం కోసం కుటుంబ సభ్యులు సహకరించాలనీ,గర్భిణీ స్త్రీలు ఆరోగ్యం పై అవగాహన కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దాచేపల్లి ప్రకాష్ గుప్తా, ముఖ్యఅతిథిగా లైన్స్ క్లబ్ నల్లగొండ జిల్లా రీజియన్ చైర్ పర్సన్ సంజీవరెడ్డి, జోన్ చైర్మన్ ఉప్పు ఆంజనేయులు, క్లబ్బు కార్యదర్శి దాచేపల్లి రాజు గుప్తా, కోశాధికారి బత్తిని రఘు, నాంపల్లి రమేష్ గుప్తా, తిరందాసు జగన్ నాథ్, కాసుల వెంకటేశం గౌడ్, కామిశెట్టి చంద్రశేఖర్ గుప్తా, గోపగోని లక్ష్మణ్ గౌడ్, గోవర్ధన్ రెడ్డి, సిలివేరు మంగయ్య, వనం రాజు, సంపూర్ణ చారి, పోలోజు రాజు, శ్రీనివాస చారి, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## అసత్య కథనాలతో ప్రజల్లో భయాందోళనలు సృష్టించొద్దు : ఎస్పీ జానకి షర్మిల

- వారం రోజుల్లో 20 ఆస్తి నేరాల కేసుల ఛేదన
- మరో 15 కేసుల్లో కీలక ఆధారాలు,

**13 ప్రత్యేక చెక్‌పోస్టులతో విస్తృత తనిఖీలు**



**నిర్మల్, ఆగస్టు 11 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
జిల్లాలో దొంగతనాలను అతిగా చూపిస్తూ ప్రజల్లో భయాందోళనలు కలిగించేలా అసత్య, నిరాధార కథనాలు ప్రచురించడం సరికాదని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల అన్నారు. వాస్తవాలను పూర్తిగా పరిశీలించకుండా వచ్చే కథనాలు పోలీసుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీస్తాయని పేర్కొన్నారు. ఆస్తి నేరాల నియంత్రణ, కేసుల ఛేదనపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. ఇందుకోసం రెండు ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేసి, సీసీ కెమెరా ఫుటేజీలు, సాంకేతిక ఆధారాలు, నిందితుల కదలికలు, గత నేరాల వివరాలను విశ్లేషిస్తున్నామని చెప్పారు. వారం రోజుల్లో 20 ఆస్తి నేరాల కేసులను ఛేదించడంతో పాటు మరో 15 కేసుల్లో కీలక ఆధారాలు సేకరించినట్లు వెల్లడించారు. బైంసా, నిర్మల్, నిర్మల్ రూరల్, మామడ, సారంగాపూర్, లక్ష్మణచాంద, తానూర్, కడెం ప్రాంతాల్లో జరిగిన ఇళ్ల దొంగతనాలు, ఆలయ చోరీలు, ద్విచక్ర వాహనాలు, కాపర్ వైర్ చోరీ కేసుల్లో దర్యాప్తు కొనసాగుతోంద న్నారు. బైంసా పోచమ్మ ఆలయంలో హుండీ చోరీ కేసును 48 గంటల్లోనే ఛేదించినట్లు తెలిపారు. కడెం పరిధిలో ఐదు దొంగతనం కేసులను కూడా ఛేదించినట్లు పేర్కొన్నారు. నేరాల నియంత్రణలో భాగంగా బైంసా టౌన్‌లో 5, నిర్మల్ టౌన్‌లో 7, సారంగాపూర్‌లో ఒకటి చొప్పున మొత్తం 13 ప్రత్యేక చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాల కదలికలపై నిఘా ఉంచడంతో పాటు కీలక ప్రాంతాల్లో సీసీ కెమెరాల పర్యవేక్షణను పెంచామన్నారు. జిల్లాలో ఆస్తి నేరాలకు పాల్పడుతున్న ఓ పెద్ద నేర ముఠా కదలికలపై ప్రత్యేక బృందాలు దర్యాప్తు చేస్తున్నాయని, దర్యాప్తు ప్రయోజనాల దృష్ట్యా పూర్తి వివరాలను ప్రస్తుతం వెల్లడించలేమని చెప్పారు. గంజాయి వినియోగం, అక్రమ రవాణాపైనా ప్రత్యేక నిఘా కొనసాగుతోందన్నారు. వార్తలు ప్రచురించే ముందు సంబంధిత అధికారులను సంప్రదించి వాస్తవాలను నిర్ధారించుకోవాలని మీడియాకు సూచించారు. పోలీస్ శాఖపై వాస్తవ ఆధారాలతో చేసే విమర్శలను స్వాగతిస్తామని, అయితే నిరాధార ఆరోపణలు, వాస్తవాలను వక్రీకరించే కథనాలు ప్రజల్లో అనవసర భయాందోళనలు కలిగిస్తాయని అన్నారు. ఇలాంటి కథనాలు కొనసాగితే చట్టపరమైన చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. ప్రజలు, ఆలయ కమిటీలు, వ్యాపారులు తమ ఇళు ,, దుకాణాలు, ముఖ్యమైన ప్రదేశాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్పీ కోరారు. నేరాల నియంత్రణ, కేసుల త్వరితగతిన ఛేదన, ప్రజల ప్రాణ, ఆస్తులకు భద్రత కల్పించడమే నిర్మల్ పోలీసుల ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.

## స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.**



**నిర్మల్, ఆగస్టు 11(తెలంగాణ వాణి ప్రతినిధి)**
నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి సంబంధించి అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. ఈ నెల 15వ తేదీ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం నూతన స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేయనున్నందున జిల్లాలో నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి సంబంధించి ఏర్పాట్లపై ఆయన సమావేశం నిర్వహించారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కడ్తాల్ సమీపంలోని సాగర్ కన్వెన్షన్ లో 15వ తేదీన నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి సంబంధించి కార్యక్రమానికి ప్రోటోకాల్ ప్రకారం ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని పేర్కొన్నారు. కొంతమంది లబ్ధిదారులను కార్యక్రమానికి ఆహ్వానించాలని అన్నారు. ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ ఏర్పాటు చేయడంతో పాటు, సరైన లైటింగ్, సౌండ్ సిస్టం ఉండేలా చూడాలన్నారు. ఎల్ఈడి తెరను ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమానికి హాజరైన వారికి ఎప్పటికప్పుడు త్రాగునీరు అందిస్తూ ఉండాలన్నారు. సంబంధిత శాఖల అధికారులంతా సమన్వయంతో పనిచేసి రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ కిషోర్ కుమార్, ఆర్డిఓ దేవిదాస్, పౌరసరఫరాల అధికారి రాజేందర్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## విలువలతో కూడిన రాజకీయాలు చేయడం బీఆర్ఎస్ నాయకులు నేర్చుకోవాలి

**టీపీసీసీ సభ్యుడు పెండెం రామానంద్**



**నర్సంపేట, ఆగస్టు 11 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
విగ్రహాల ఏర్పాటుకు రాజకీయ హంగామాలు కాకుండా నిబంధనల ప్రకారం అనుమతులు తీసుకోవాలని టీపీసీసీ సభ్యుడు పెండెం రామానంద్ అన్నారు. నర్సంపేటలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా రాజకీయాలు చేయడం సరికాదని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకులు రాజకీయ లబ్ధి కోసం వివాదాలను సృష్టిస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఎదురుగా నిబంధనలకు విరుద్ధంగా గద్దె నిర్మించి అనవసర ఉద్రిక్తతలకు కారణమవుతున్నారని విమర్శించారు. విగ్రహాన్ని ఏర్పాటు చేయాలంటే మున్సిపల్ అనుమతులు తీసుకుని, రహదారికి తగిన దూరంలో ఏర్పాటు చేసి చుట్టూ పార్కు నిర్మిస్తే ఎలాంటి ఇబ్బందులు ఉండేవి కావన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ నాయకులకు విగ్రహాల ఏర్పాటుకు సంబంధించిన నిబంధనలు తెలియవా అని ప్రశ్నించారు. నర్సంపేటలో ఇప్పటికే పలు విగ్రహాలు నిబంధనల ప్రకారం ఏర్పాటు చేశారని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి అనారోగ్యం వచ్చిన సమయంలో రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వం గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేసి హైదరాబాద్‌కు తరలించిందని, ఉద్యమకారుడిగా అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించిందని గుర్తుచేశారు. అలాంటి ప్రభుత్వంపై బురదజల్లడం సరికాదన్నారు. సాధారణ ప్రజలైనా, మాజీ ప్రజాప్రతినిధులైనా మున్సిపల్ చట్టాలు అందరికీ సమానంగా వర్తిస్తాయని రామానంద్ స్పష్టం చేశారు. అనుమతులు లేకుండా రాత్రికి రాత్రే నిర్మాణాలు చేపడితే అధికారులు చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటారని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టం తన పని తాను చేసుకుపోతుందని, నర్సంపేట ప్రశాంతతను దెబ్బతీసే ప్రయత్నాలను ప్రజలు సహించరని ఆయన అన్నారు.

## విద్యార్థులకు భోజనం వడ్డించిన మాజీ మంత్రి



**వనపర్తి : ఆగస్టు 11, (తెలంగాణ వాణి ప్రతినిధి)**
మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి "సర్" కార్యక్రమములో భాగంగా వనపర్తి మండలములోని అంజనగిరి గ్రామంలో కాసేపు ఉపాధ్యాయుడిగా మారి పాఠాలు బోధించి పరిశుభ్రత,మంచినీరు ,ఆహార నాణ్యత వంటి పలు అంశాలపై అవగాహన కల్పించిన విషయం విదితమే. ఆ సందర్భంగా నిరంజన్ రెడ్డి తాను స్వయంగా భోజనం తయారు చేయించి ఏర్పాటు చేస్తానన్న హామీ మేరకు మంగళవారం విద్యార్థులకు స్వయంగా భోజనం వడ్డించడంతో విద్యార్థులు,ఉపాధ్యాయులు,గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గౌరవ నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు అధికారులు విద్యతో పాటు క్రమశిక్షణ, సమాజములోనీ పరిస్థితుల పట్ల అవగాహన కల్పించి ఉన్నతంగా తీర్చిదిద్దాలని అన్నారు. ప్రజా ప్రతినిధులు ప్రభుత్వపరంగా నిర్వహించే విద్యా సంస్థలలో పర్యటనలు చేస్తూ విద్యావసుతులు, మౌలికవసతుల,ఆహార నాణ్యతపై శ్రద్ధ పెట్టీ మెరుగుపరచాలని తద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరిగి సమాజములో బాధ్యత గల పౌరులుగా ఎదుగుతారని అన్నారు. విద్యార్థులను ఆహ్లాదపరిచిన నిరంజన్ రెడ్డి భోజనం అనంతరం విద్యార్థిని, విద్యార్థులను ఆప్యాయంగా పలకరించి మనకు ఆహారాన్ని అందించే రైతు, రైతుకూలీల విశిష్టత తెలిపి తల్లితండ్రులతో పాటు ఉపాధ్యాయులను రైతులను గౌరవించాలని ఉద్బోధించారు. చాక్లెట్స్,అరటి పండ్లు ఇచ్చి ముచ్చటించారు. నిరంజన్ రెడ్డి వెంట నందిమల్ల .అశోక్, కె.మాణిక్యం, సర్పంచ్ నేనావత్.శాంతమ్మ దేవకుమార్,రఘువర్ధన్ రెడ్డి, ధర్మా నాయక్,రవిప్రకాష్ రెడ్డి, మాధవ్ రెడ్డి,మహేశ్వర్ రెడ్డి, నరేష్,చిట్యాల.రాము, ఉపసర్పంచ్ రాజు, ధర్మేందర్, యాదగిరి,వాసు, తిరుపతయ్య, స్వామి తదితరులు ఉన్నారు.



## ఎల్బీ కళాశాలలో 80 సంవత్సరాల స్వాతంత్ర ఫలాల ర్యాలీ.

### కళాశాల ప్రిన్సిపల్ అరుణ డిహెచ్ రావు.

**హనుమకొండ ఆగస్టు 11 (తెలంగాణ వాణి టౌన్)**
లాల్ బాహదూర్ కళాశాల ఎన్ సి సి పదవ తెలంగాణ బెటాలియన్ ఆధ్వర్యంలో 80 సంవత్సరాల స్వాతంత్ర దినోత్సవం జరుపుకోబోతున్న సందర్భంగా మరియు 150 సంవత్సరాల వందేమాతర గీతం పూర్తి చేసుకున్న భారత జాతీయ గీతం ప్రత్యేకతను చాటే కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అరుణ డి హెచ్ రావు తెలిపారు. 150 సంవత్సరాల వందేమాతర గీతం వ్రాయబడి భారత స్వాతంత్రం చింతించడానికి మన జాతీయ గీతం ప్రాధాన్యతను కళాశాల ప్రాంగణంలో ఆలపించి దాని ప్రత్యేకతను వివరించి ములుగు రోడ్డు జంక్షన్ వరకు ప్రజల్లో మరింత అవగాహన కల్పించడం కోసం వికసిద్భారత్లో భాగస్వామ్యం కావాలని ఉద్దేశంతో ఎన్ సి సి 10 తెలంగాణ బెటాలియన్ కమాండింగ్ అధికారి కల్నాల్ ఎస్ ఎస్ రామదురై మరియు ఏవో లెఫ్టినెంట్ కల్నల్ రవి సునారే ఆజ్ఞ మేరకు 15 ఆగస్టు 2026 వరకు రోజు ఒక కార్యక్రమం స్వాతంత్ర ఫలాల ప్రాధాన్యతను తెలియపరచడం కోసం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎన్ సి సి ఆధ్వర్యంలో ప్రజల్లో మరింత చైతన్యం తీసుకురావడమే ఈ యొక్క ముఖ్య ఉద్దేశమని అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ ముందు జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో కెప్టెన్ డాక్టర్ ఎం సదానందం, హరి లోకేష్, రవళి, గోకుల్, సాహిల్, అనూష,శిరీష, రశ్మిత, నిఖిల్, భవాని శైలజ లక్ష్మీ ప్రసన్న, హేమంత్, అయాన్ పాషా, విష్ణు వంశీ ర్యాలీలో పాల్గొన్నారు.

## అనుమాన స్పదంగా యువకుడి మృతి



**మందమర్రి ఆగస్టు 11 (తెలంగాణ వాణి)**
మందమర్రి పోలీస్ స్టేషన్ ఫరిధిలోని ఊరు రామకృష్ణాపూర్ కు చెందిన నరమల్ల క్రాంతి (34) అనే యువకుడు మంగళవారం అనుమాన స్పదంగా మృతి చెందిన ఘటన మందమర్రి లో చోటు చేసుకుంది. ఎస్సై నరేష్ తెలిపిన వివరాల ప్రకారం ఊరు రామకృష్ణాపూర్ గ్రామం లో నివసిస్తున్న నరమల్ల క్రాంతి లారీ క్లినర్ గా విధులు నిర్వహిస్తున్నాడని, భార్య విడిచి పెట్టి వెళ్లడం తో గత కొంత కాలంగా మధ్యానికి బానిస అయినట్లు తెలిపారు. గత రెండు రోజుల క్రితం ఇంటి నుండి వెళ్లిన క్రాంతి ఎంతకి ఇంటికి రాక పోవడం తో కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. మంగళవారం ఊరు రామకృష్ణాపూర్ ప్రాంతం లోని చెట్ల పొదలో పడిపోయి ఉండగా స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించినట్లు తెలిపారు. ఈ మేరకు పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించగా క్రాంతి మృతి చెందినట్లుగా తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నామని పోస్ట్ మార్టం నిమిత్తం మృత దేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించినట్లు ఎస్సై నరేష్ తెలిపారు.

## గాంధారి ఆదాయంపై విచారణకు డిమాండ్



**రామకృష్ణాపూర్,ఆగస్టు 11 (తెలంగాణ వాణి):**
మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజకవర్గం మందమర్రి మండలం బొక్కలగుట్ట గాంధారివనం సమీపంలోని ఎన్‌హెచ్ 363 పక్కన ఉన్న గాంధారి మైసమ్మ ఆలయ హుండీ ఆదాయంపై భక్తులు, స్థానికుల నుంచి పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవల జరిగిన ఆషాఢ బోనాల జాతర సందర్భంగా భక్తులు సమర్పించిన హుండీ కానుకలను అధికారుల సమక్షంలో పారదర్శకంగా లెక్కించకుండా ఆలయ కమిటీ సభ్యులు గోప్యంగా లెక్కింపు చేపట్టారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. జాతర సందర్భంగా ప్రభుత్వం భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు భక్తులకు పలు సౌకర్యాలు కల్పించినందుకు మంత్రి వివేక్ వెంకటస్వామి, జిల్లా కలెక్టర్, పోలీసు, దేవాదాయ శాఖ అధికారులకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. అయితే ఆలయానికి భారీగా ఆదాయం వస్తున్న నేపథ్యంలో హుండీ లెక్కింపును దేవాదాయ శాఖ అధికారుల సమక్షంలో నిర్వహించి, వచ్చిన ఆదాయాన్ని బహిరంగంగా ప్రకటించాలని కోరుతున్నారు. హుండీ ఆదాయాన్ని తక్కువగా చూపించి తప్పుదోవ పట్టించే అవకాశం ఉందనే అనుమానాలు ఉన్నందున ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించాలని విజ్ఞప్తి చేశారు. ఆలయానికి వచ్చే హుండీ ఆదాయం, విరాళాలు, జాతర సందర్భంగా వచ్చే ఇతర ఆదాయాలన్నింటినీ అధికారిక ఖాతాలో జమ చేసి, ఆదాయ వ్యయ వివరాలను భక్తులకు అందుబాటులో ఉంచాలని కోరారు. అధిక ఆదాయం కలిగిన గాంధారి మైసమ్మ ఆలయాన్ని పూర్తిస్థాయిలో దేవాదాయ శాఖ పర్యవేక్షణలోకి తీసుకుని, అవసరమైతే ప్రస్తుత కమిటీపై విచారణ జరిపి నూతన ఆలయ కమిటీని ఏర్పాటు చేయాలని కోరారు. ఆలయ ఆదాయాన్ని సక్రమంగా వినియోగించి భక్తులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు ఆలయాన్ని మరింత అభివృద్ధి చేయాలని మంత్రి, జిల్లా కలెక్టర్, దేవాదాయ శాఖ అధికారులను స్థానికులు విజ్ఞప్తి చేశారు.

## ధర్మారం ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఇద్దరు ఫేక్ లెక్చరర్ల డిస్మిస్

**ధర్మారం, ఆగస్టు 11 (తెలంగాణ వాణి )**

రాష్ట్రవ్యాప్తంగా 35 మంది ఫేక్ సర్టిఫికెట్లతో ప్రభుత్వ కళాశాలలలో జూనియర్ లెక్చరర్లుగా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగస్తులను ఇంటర్ బోర్డు డిస్మిస్ చేసి వారందరికీ షో కాజ్ నోటీసులు జారీ చేసి వారం లో సమాధానమివ్వాలని కోరింది. వీరు ఇతర రాష్ట్రాలలోని యూనివర్సిటీలలో పీజీ సర్టిఫికెట్లు పొందినట్లు తెలంగాణ రాష్ట్ర ఇంటర్ బోర్డు గుర్తించింది. అన్ని అర్హతలు ఉండి కూడా ఉద్యోగాలు రాక అష్టకష్టాలు పడుతున్న నిరుద్యోగులకు ఫేక్ గాళ్లు సవాల్ గా మారారు. వీరంతా గత ప్రభుత్వంలో ఉద్యోగాలు పొందినట్లు తెలుస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ఫేక్ సర్టిఫికెట్లతో ఉద్యోగాలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని నిరుద్యోగులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఫేక్ సర్టిఫికెట్లతో ఉద్యోగాలు సాధించిన వారిలో పెద్దపెల్లి జిల్లా ధర్మారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న వి శ్రీనివాస్ ఫిజిక్స్, ఎస్ సుధాకర్ ఇంగ్లీష్ లో గత కొద్ది కాలంగా ఇక్కడ పనిచేస్తున్నట్లు ఇంటర్ బోర్డు గుర్తించడం పట్ల నిరుద్యోగ యువతీ యువకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## సర్పంచ్‌పై ఎంపీడీవోకు ఫిర్యాదు



**రాజపేట ఆగస్టు: 11(తెలంగాణ వాణి విలేఖరి)**

యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలంలోని బూరుగుపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారుల నుంచి ఇళ్ల వివరాలను ఇందిరమ్మ యాప్‌లో అప్‌లోడ్ చేయడానికి గ్రామ సర్పంచ్ చింతల సంపత్ ఒక్కొక్కరి వద్ద రూ.1,000 చొప్పున వసూలు చేస్తున్నారని గ్రామానికి చెందిన సుంకరి గోపాల్ ఆరోపించారు. అంతేకాకుండా ఎలాంటి రికార్డులు లేకుండా నిధులు డ్రా చేశారని పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఎంపీడీవో కూతల నాగవేణికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఆరోపణలపై అధికారులు విచారణ జరిపి వాస్తవాలను వెల్లడించాలని గోపాల్ కోరారు.

## వేంకటేశ్వర కాలనీలో నూతన రేషన్ షాపు ప్రారంభం

### ప్రజలకు నిత్యావసర సరుకులు సులభంగా

### అందేలా చర్యలు: ఎమ్మెల్యే కవ్వంపల్లి



**తిమ్మాపూర్ ఆగస్టు 11 (తెలంగాణ వాణి ప్రతినిధి)**

తిమ్మాపూర్ మండలం అలుగునూరు 8వ డివిజన్ పరిధిలోని వేంకటేశ్వర కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన రేషన్ దుకాణాన్ని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు రేషన్ ద్వారా నిత్యావసర సరుకులు సకాలంలో అందేలా డీలర్లు పారదర్శకంగా వ్యవహరించాలని సూచించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. నూతన రేషన్ షాపుతో వేంకటేశ్వర కాలనీ, మహాత్మానగర్, పరిసర ప్రాంతాల ప్రజలకు మరింత సౌకర్యం కలుగుతుందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ కర్ర శ్రీనివాస్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, ప్యాక్స్ చైర్మన్లు గోపు మల్లారెడ్డి, మోరపల్లి రమణారెడ్డి, ఉప సర్పంచ్ కేతిరెడ్డి ఎల్లారెడ్డి, రేషన్ డీలర్ అయితం లావణ్యతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## నిధుల విడుదలపై ప్రశ్నించినందుకే చెక్ పవర్ రద్దు ప్రకటన



**ధర్మారం, ఆగస్టు 11 (తెలంగాణ వాణి )**

రాష్ట్రంలోని ప్రతి గ్రామపంచాయతీలకు ప్రభుత్వం విడుదల చేస్తున్న నిధులను ప్రశ్నించినందుకే తమ చెక్ పవర్ రద్దు చేయాలని సర్పంచులు కోరడం సిగ్గుచేటని వారు వెంటనే పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు బహిరంగ క్షమాపణ చెప్పాలని ఉప సర్పంచ్ ల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు బొట్ల కార్తిక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన పెద్దపల్లి జిల్లాలోని ఉపసర్పంచ్ లతో కలిసి ధర్మారం మండల కేంద్రంలోని ఉప సర్పంచ్ ఎలిగేటి మల్లేశం నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సర్పంచ్ ఎన్నికలలో తాము రాష్ట్రవ్యాప్తంగా వార్డులలో ప్రచారం చేసే సమయంలో నీతి నిజాయితీగా ఎలాంటి కల్మషం లేకుండా తాము వార్డు మెంబర్ గా ఓడిన పర్వాలేదు కానీ మా సర్పంచ్ అభ్యర్థిని తప్పకుండా గెలిపించాలని రాత్రింబవళ్లు ఎనలేని ప్రచారం చేసి సర్పంచులుగా గెలిపించుకుంటే, గెలిచిన సర్పంచులు తమ చెక్ పవర్ రద్దు చేయాలని డిమాండ్ చేయడం సిగ్గుచేటని ఇది మా బావ స్వేచ్ఛ ప్రకటనకు భంగం కలిగించిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఉప సర్పంచ్ ల చెక్ పవర్ రద్దు చేస్తే ఆ పవర్ ఆయా కార్యదర్శులకు వెళ్తుందని సర్పంచ్ కార్యదర్శులు కలిసి గ్రామాన్ని దురుద్దేశంతోనే సర్పంచులు ఎక్కడికక్కడ ఉపసర్పంచ్ ల చెక్ పవర్ రద్దు చేయాలని కోరుతున్నారని ఆయన తెలిపారు. 16వ ఫైనాన్స్ బిల్లలను గ్రామ సభలలో ప్రజలకు తెలుపాలని వారు డిమాండ్ చేశారు. సర్పంచ్ లు-ఉప సర్పంచ్ ల చెక్ పవర్ రద్దు చేయాలనే డిమాండ్లను వెనక్కు తీసుకోవాలని లేనియెడల రాష్ట్రంలో ఉన్న 12760 గ్రామపంచాయతీల ఉప సర్పంచ్లతో కలిసి ఎక్కడికక్కడ ఆయా గ్రామపంచాయతీలలో ఉన్న ప్రజలను మేధావులను విద్యార్థులు యువకులతో కలిసి ఆందోళన కార్యక్రమం చేపడతామని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప సర్పంచుల పోరం ప్రధాన కార్యదర్శి మెరుగు జంపన్న (జానీ) పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు జంగ అనిల్, ఉపాధ్యక్షులు మేడి అశోక్, జిల్లా కార్యదర్శి ఎలిగేటి మల్లేశం, ధర్మారం మండల అధ్యక్షుడు బోనగిరి అజయ్ కుమార్, గౌరవ అధ్యక్షులు తీగుళ్ల కవిత-సతీష్ రెడ్డి, భరత స్వామి, ప్రచార కార్యదర్శులు కోల తిరుపతి,బెజ్జంకి యమున రాజేందర్, పాల్గొన్నారు.

# పాలకుర్తి,చెన్నూరు రిజర్వాయర్ పనులు త్వరగా పూర్తి చేయాలి

### ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**హనుమ కొండ/జనగాం ఆగస్టు 11 (తెలంగాణ వాణి ప్రతినిధి)**

పాలకుర్తి నియోజకవర్గంలో సాగునీటి సమస్యలను పరిష్కరించడంతో పాటు పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అధికారులను కోరారు. హనుమకొండ చింతగట్టులోని చీఫ్ ఇంజనీర్ వరంగల్ ఇరిగేషన్ కార్యాలయంలో జే. చొక్కారావు దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ పై ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలతో ఓ.వి. రమేష్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గానికి సంబంధించిన సాగునీటి సమస్యలు, దేవాదుల ప్రాజెక్టు పనుల పురోగతి, పెండింగ్‌లో ఉన్న పనులపై ఎమ్మెల్యే అధికారులతో చర్చించారు. పాలకుర్తి, చెన్నూరు



రిజర్వాయర్ పనులు నియోజకవర్గ రైతులకు ఎంతో కీలకమని, వాటిని వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. రిజర్వాయర్ పనులు పూర్తయితే రైతులకు సాగునీటి సౌకర్యం మరింత మెరుగుపడి వ్యవసాయ రంగానికి ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గ పరిధిలోని దేవాదుల కాలువలు, డిస్ట్రిబ్యూటరీలు, ఆయకట్టు ప్రాంతాల్లో నీటి సరఫరాకు సంబంధించిన సమస్యలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని కోరారు. ఓ.వి. రమేష్ బాబు సంబంధిత ఇరిగేషన్ అధికారులను క్షేత్రస్థాయిలో పరిశీలనలు చేపట్టి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ధర్మగడ్డ తండా సమీపంలోని కాలువ సమస్యను పరిశీలించి క్లియరెన్స్ పనులను త్వరగా పూర్తి చేసి రైతులకు సాగునీరు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులకు సాగునీరు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పేర్కొన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో సాగునీటి వనరుల అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు.

## టేక్మాల్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పి

**టేక్మాల్ / ఆగస్టు 11 ( తెలంగాణ వాణి )**

మెదక్ జిల్లా టేక్మాల్ పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ డి.వి శీనివాసరావు మంగళవారం అస్మికంగా తనిఖీ చేశారు, ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ లో వివిధ రికార్డులు, కేసుల దర్యాప్తు పురోగతి , నిర్వహణ తీరును పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు, స్టేషన్ లో నమోదైన కేసుల వివరాలతో పాటు వాటి స్థితిగతులపై ఆరా తీశారు, శాంతి భద్రతల పర్యవేక్షణలో అప్రమత్తంగా ఉండాలని చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై నిఘా పెట్టాలని సూచించారు, బాధితుల ఫిర్యాదులపై స్పందిస్తూ బాధ్యత యుతంగా దర్యాప్తు చేపట్టాలన్నారు, అలాగే పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రజలకు అనుకూల వాతావరణం కల్పించి



స్టేషన్ పరిసరలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు, ఆయన వెంట సిఐ రేణుక రెడ్డి, సందీప్ రెడ్డి, ఎస్సై అరవింద్ కుమార్, పోలీస్ సిబ్బంది ఉన్నారు,

# చేయూత పించన్లకు 'గోల్డెన్ ఛాన్స్

- అర్హులైన ఏ ఒక్కరూ మిస్ కావొద్దు
- గుర్తింపు ప్రక్రియను
- వారంలో పకడ్బందీగా పూర్తి కావాలి
- గ్రామం,వార్డు వారీగా సర్వే.. అర్హులతో దరఖాస్తు చేయించాలి
- అధికారులంతా సమన్వయంతో యుద్ధ ప్రాతిపదికన పనిచేయాలి
- కలెక్టర్ చిత్రా మిశ్రా.

**కరీంనగర్:ఆగస్టు 11 (తెలంగాణ వాణి ప్రతినిది)**

అర్హులైన పేదలకు చేయూత పింఛన్లు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుం టున్న నేపథ్యంలో జిల్లాలో అర్హులైన ఏ ఒక్కరూ మిస్ కాకుండా చర్యలు తీసుకో వాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదే శించారు.కొత్తగా పింఛన్లకు అర్హత పొందే వారిని శాచు రేషన్ మోడ్‌లో గుర్తించి, వారం రోజుల్లో అర్హులంద రినీ గుర్తించేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందిం చాలని సూచించారు. ప్రతి గ్రామము ప్రతి వార్డు వైజ్ గా ఈ ప్రక్రియ యుద్ధ ప్రాతి పదికన పకడ్బందీగా చేప ట్టాలని స్పష్టం చేశారు.మంగళవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో డి ఆర్డిఓ,జిల్లా సంక్షేమ శాఖ,మెప్మా,జిల్లా పంచాయతీ అధికారి,జిల్లా పరిషత్,మున్సిపల్ అధికా రులతో కలెక్టర్ చిత్రా మిశ్రా చేయూత పింఛన్ల దరఖాస్తు ల ప్రక్రియపై సమీక్ష నిర్వ హించారు.గ్రామం,వార్డు వారీగా ముందుగా అర్హుల ను గుర్తించి,వారితో దరఖా స్తులు చేయించే విధానం చేపట్టాల్సిన చర్యలపై అధి కారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాష్ట్ర ప్రభుత్వం చాలా ఏళ్ల తర్వాత అత్యంత ప్రతిష్టా త్మకంగా కొత్తగా చేయూత పింఛన్లు మంజూరు చేసేం దుకు చర్యలు చేపడుతోంద ని కలెక్టర్ తెలిపారు.ఈ అవకాశాన్ని అర్హులైన పేద లందరికీ అందేలా అధికా రులు బాధ్యతగా పని చే యాలని సూచించారు. ఆగస్టు 31 వరకు దరఖా స్తులు స్వీకరించనున్నం దున ప్రతి గ్రామం,ప్రతి వార్డు నుంచి అర్హులు దరఖాస్తు చేసుకునేలా విస్తృతంగా చైతన్యం కల్పించాలని ఆదేశించారు.తొలి దశలో వితంతువులు, ఒంటరి మహిళలు,దివ్యాం గులు,గీత కార్మికులు,చేనేత కార్మికులు,ఫైలేరియా బాధి తులు,తలసేమియా, సికిల్ సెల్ డిసీజ్,హిమోఫీలియా వంటి రక్త సంబంధిత వ్యాధులతో బాధపడుతు న్న దివ్యాంగులకు ప్రాధా న్యత ఇవ్వనున్న నేపథ్యం లో ఆయా వర్గాలకు చెందిన ప్రతి ఒక్కరినీ గుర్తించాలని తెలిపారు.

**ఇంటింటి సర్వేతో అర్హుల గుర్తింపు**

గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు,సర్పంచులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, స్వయం సహాయక సంఘా ల సభ్యులు,ఇతర సిబ్బంది సహకారంతో విస్తృతంగా సర్వే నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. దివ్యాంగులు,వారి కుటుంబ సభ్యులు,ప్రత్యేక అవసరా లు గల పిల్లలు,ఒంటరి మహిళలు,వితంతువులు, ఇతర పింఛన్లకు అర్హులైన వారిని గుర్తించి దరఖాస్తు చేసుకునేలా ప్రోత్సహించా లన్నారు.ఒక్క అర్హుడి కేసు కూడా మిస్ కాకుండా అధికారులు ఈ ప్రక్రియను ఒక సవాలు గా తీసుకోవాలని,అన్ని శాఖల అధికారులు సమన్వ యంతో పనిచేయాలని ఆదేశించారు.కొత్తగా ఎంత మంది పింఛన్లకు అర్హుల వుతారో కార్యాచరణ ప్రణా ళిక ప్రకారం గుర్తించి,వారి నుంచి



దరఖాస్తులు స్వీకరిం చే ప్రక్రియను వేగవంతం చేయాలని చెప్పారు.

**ధ్రువపత్రాలు సిద్ధంగా ఉంచుకోవాలి**

ఒంటరి మహిళలు తమ జనన ధ్రువపత్రం,ఎస్సెస్సీ మెమో,ఓటరు గుర్తింపు కార్డు (ఎపిక్) వంటి అందు బాటులో ఉన్న పత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని అధికారులు అవగాహన కల్పించాలనీ,అవసరమైన సందర్భాల్లో స్థానిక విచార ణ,సంబంధిత ధ్రువీకరణ ప్రక్రియను పూర్తి చేయించా లని సూచించారు.వితంతు మహిళలు తమ భర్త మరణ ధ్రువపత్రాన్ని అందు బాటులో ఉంచుకోవాలని, దివ్యాంగులు సదరం సర్టిఫికెట్ సిద్ధంగా ఉంచు కుని చేయూత పింఛన్ కోసం దరఖాస్తు చేసుకునే లా అధికారులు ప్రోత్సహిం చాలని కలెక్టర్ తెలిపారు.

**పట్టణ ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి**

కరీంనగర్ నగరపాలక సంస్థతోపాటు చొప్పదండి, హుజూరాబాద్,జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో ఈ ప్రక్రియను మరింత సవాలు గా తీసుకుని అర్హులైన ప్రతి ఒక్కరినీ గుర్తించాలని కలెక్టర్ ఆదేశించారు.కరీంన గర్‌లో కార్పొరేటర్లు,ఇతర మున్సిపాలిటీల్లో కౌన్సిలర్లు, ఇతర ప్రజాప్రతినిధుల సహకారంతో మున్సిపల్ అధికారులు ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని సూచించారు.గ్రామాల్లో అంగన్వాడి కార్య కర్తలు,పంచాయతీ కార్యద ర్శులు,ఇతర సిబ్బంది,స్వ యం సహాయక సంఘాల మహిళల సహకారం తీసు కుని అర్హుల గుర్తింపు,దర ఖాస్తుల స్వీకరణ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహిం చాలని తెలిపారు.జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, సంక్షేమ శాఖ,మెప్మా,పంచా యతీరాజ్,మున్సిపల్ తది తర శాఖల అధికారులు, సిబ్బంది ప్రత్యేక చొరవతో బాధ్యతాయుతంగా వ్యవ హరించాలని ఆదేశించారు. అర్హుల గుర్తింపు నుంచి దరఖాస్తుల స్వీకరణ, ఆన్‌లైన్ డేటా నమోదు, క్షేత్రస్థాయి పరిశీలన,తుది జాబితా తయారీ వరకు ఎక్కడా తప్పిదాలు జరగ కుండా అధికారులు అప్రమ త్తంగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు.పేదల కు ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని అర్హులంద రికీ చేరువ చేయడమే లక్ష్యంగా పనిచేయాలని తెలిపారు.పేదలకు న్యా యం చేయడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని అర్హులను మాత్రం మిస్ చేయవద్దని మరోసారి సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే,జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, డీఆర్‌డీవో గీత,మెప్మా పీడీ స్వరూపారాణి,డీపీవో జగదీశ్వర్‌తో పాటు మున్సిపల్,ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



# గుడిసె వాసులకే 'ఇందిరమ్మ'లో తొలి ప్రాధాన్యం!

**ఆరు మండలాల్లో తక్షణమే గుర్తింపు ప్రక్రియ.. శ్రావణంలో రెండో విడత మంజూరు పత్రాలు**

**తిమ్మాపూర్ ఆగస్టు 11 ( తెలంగాణ వాణి ప్రతినిధి )**

ఇందిరమ్మ ఇళ్ల పథకం రెండో విడతలో గుడిసెల్లో జీవిస్తున్న నిరుపేదలకు తొలి ప్రాధాన్యం కల్పించాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్‌లో నియోజకవర్గం లోని ఆరు మండలాల ఎంపీడీవోలు, హౌసింగ్ అధికారులతో ఇళ్ల పథకం అమలు, నిర్మాణాల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో గుడిసెల్లో నివసిస్తున్న కుటుంబాలను వెంటనే గుర్తించి, వారి పూర్తి వివరాలతో జాబితా సిద్ధం చేయాలని సూచించారు. తొలి విడతలో ఇళ్లు మంజూరైనా నిర్మాణాలు ప్రారంభించని లబ్ధిదారుల వివరాలను సేకరించాలని, ఇప్పటికే నిర్మాణంలో ఉన్న ఇళ్ల పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.రెండో విడతలో అర్హులైన లబ్ధిదారుల ందరికీ శ్రావణ మాసంలో మంజూరు పత్రాలు అందేలా అధికారులు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. అర్హులైన నిరుపేదలకు పథకం ప్రయోజనం అందేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. సమావేశంలో ఎంపీడీవోలు ఎన్.ఆర్. మల్హోత్రా, వీ.వీ. వరలక్ష్మి, పి.అనిత, వి.సురేందర్, కె.ప్రవీణ్, వై.శశికళతో పాటు హౌసింగ్ డీఈఈ ఎస్. వెంకటరమణ, ఏఈలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.





## పంతంగి గ్రామాన్ని సందర్శించిన జడ్పీ సీఈవో శోభారాణి

**చౌటుప్పల్, ఆగస్టు 11 (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి)**

చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామంలో జిల్లా పరిషత్ హైస్కూలును మంగళవారము సందర్శించి విద్యార్థినీ, విద్యార్థులకు స్కూల్ దుస్తులను పంపిణీ చేసి, స్కూల్లో ఆవరణంలో విద్యార్థులతో కలిసి మొక్కలను నాటారు. గ్రామంలో పూర్తయిన ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి, పెండింగ్ లో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల గురించి సంబంధిత ఏఈ ని అడిగి తెలుసుకు న్నారు. చౌటుప్పల్ మండల ఎంపీడీవో శ్రీలత, గ్రామ సర్పంచ్ శ్రీలత సుందర్, పంచాయతీ కార్యదర్శి పద్మజ, హౌసింగ్ ఏఈ పవన్ కళ్యాణ్ , పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ మరియు విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమం



**వనపర్తి: ఆగస్టు 11,(తెలంగాణ వాణి ప్రతినిధి)**

హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలో జాతీయ జెండాల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమ జిల్లా కన్వీనర్ బచ్చురాము ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు దుప్పల్లి నారాయణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.వనపర్తి పాలిటెక్నిక్ కళాశాల ఎదుట ప్రధాన రహదారుల కూడలి వద్ద కార్యక్రమాన్ని నిర్వహించి, అటుగా వచ్చి వెళ్లే వాహనదారులకు జాతీయ త్రివర్ణ పతాకాలను పంపిణీ చేశారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తి భావాన్ని చాటాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో హర్ ఘర్ తిరంగా జిల్లా కన్వీనర్ బచ్చు రాము, రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, సబిరెడ్డి వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేతూరి బుడ్డన్న, ఆర్. వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు, జిల్లా ఉపాధ్యక్షులు బాసెట్టి శ్రీనివాసులు, మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అలివేలమ్మ, జిల్లా కోశాధికారి బండారు కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## సొంత ఖర్చులతో డ్రైనేజీ సమస్యను పరిష్కరించిన గడ్డం శివరం ప్రసాద్



**హసన్ పర్తి ఆగస్టు 11(తెలంగాణ వాణి ప్రతినిధి)**

వరంగల్--కరీంనగర్ జాతీయ రహదారిపై భీమారం గడ్డం రామకృష్ణయ్య కాలనీ సమీపంలో గత కొంతకాలంగా నెలకొన్న డ్రైనేజీ సమస్యకు పరిష్కారం లభించింది. డ్రైనేజీలో ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోవడంతో మురుగునీరు నిలిచి పోయి దుర్వాసన, దోమల బెడదతో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సమస్యను స్థానిక కాంగ్రెస్ నాయకుడు గడ్డం శివరాం ప్రసాద్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించి స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే సమస్య పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. దీంతో మున్సిపల్ సిబ్బందితో కలిసి శివరాం ప్రసాద్ డ్రైనేజీని శుభ్రం చేయించారు. చెత్త తొలగింపునకు అవసరమైన హైప్రెషర్ యంత్రాన్ని తన సొంత ఖర్చులతో తెప్పించి పనులు పూర్తి చేయించారు. సమస్య పరిష్కారం కావడంతో కాలనీ వాసులు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, గడ్డం శివరాం ప్రసాద్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో 55వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం అరుణ్, పార్టీ నాయకులు, మున్సిపల్ సిబ్బంది,కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ఘనంగా ఐఎన్‌హెచ్‌ఆర్‌పీసీ చైర్మన్ నవోదయ సిద్ధార్థ జన్మదిన వేడుకలు

**నారాయణఖేడ్, ఆగస్టు 11:(తెలంగాణ వాణి ప్రతినిధి)**



ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఐఎన్‌హెచ్‌ఆర్‌పీసీ చైర్మన్ నవోదయ సిద్ధార్థ జన్మదిన వేడుకలను మంగళవారం సంస్థ కోఆర్డినేటర్ డాక్టర్ దిగ్గే బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి నవోదయ సిద్ధార్థకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ దిగ్గే బాబు మాట్లాడుతూ..ప్రజా శ్రేయస్సు, మానవ హక్కుల పరిరక్షణ కోసం నవోదయ సిద్ధార్థ చేస్తున్న నిస్వార్థ సేవలు అభినందనీయమన్నారు. బాధితులకు అండగా నిలుస్తూ, వారికి న్యాయం జరిగే వరకు పోరాడుతున్నారని కొనియాడారు. కామారెడ్డి జిల్లాకు చెందిన ఒక యువకుడు చేయని నేరానికి సుమారు 20 సంవత్సరాలుగా జైలు జీవితం గడిపిన ఓ వ్యక్తిని న్యాయపరమైన పోరాటం ద్వారా వారం రోజుల్లోనే జైలు నుంచి బయటకు తీసుకురావడంలో నవోదయ సిద్ధార్థ కీలక పాత్ర పోషించారని తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడ బాధితులకు అన్యాయం జరిగినా 'నేనున్నాను' అంటూ వారికి అండగా నిలుస్తూ నిస్వార్థంగా సేవలందిస్తున్న నవోదయ సిద్ధార్థ మరెన్నో సంవత్సరాలు ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, సభ్యులు, నాయకులు, అభిమానులు పాల్గొని నవోదయ సిద్ధార్థకు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ రాష్ట్ర నాయకులు డాక్టర్ డి. ఓంప్రకాష్, సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి యం. ఏ ఖైసర్, మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ రావు పాటిల్, బాధ్యులు జి, సురేష్ గౌడ్, కొఠారి నర్సింలు, సంతోష్, విశ్వనాథ్, అశోక్, విట్టల్ తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞాన్ హైస్కూల్లో ఘనంగా బోనాల వేడుకలు




**నారాయణఖేడ్, ఆగస్టు 11,( తెలంగాణ వాణి ప్రతినిధి)**

నారాయణఖేడ్ పట్టణంలోని విజ్ఞాన్ హైస్కూల్లో ఆషాఢమాస బోనాల ఉత్సవాలను పాఠశాల కరస్పాండెంట్ జి. సురేష్ గౌడ్, డైరెక్టర్ డాక్టర్ దిగ్గే బాబు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించిన అనంతరం విద్యార్థులు సంప్రదాయ వేషధారణలో పాల్గొని, వివిధ కళా ప్రదర్శనలు, నృత్యాలతో అలరించారు. విద్యార్థుల సంప్రదాయ వేషభూషణాలు, నృత్య ప్రదర్శనలు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, పండుగల విశిష్టతను విద్యార్థులకు తెలియజేయాలనే ఉద్దేశంతో ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. బోనాల పండుగ మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, విద్యార్థులు మన సంస్కృతిని గౌరవిస్తూ భావితరాలకు అందించాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాకతీయ పాఠశాల యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలి : కొడారి వెంకటేష్

### బాలల హక్కుల పరిరక్షణ వేదిక

**భువనగిరి ఆగస్టు: 11(తెలంగాణ వాణి విలేకరి)**



యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని కాకతీయ పాఠశాల యాజమాన్యం పై జిల్లా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా నాయకులు కొడారి వెంకటేష్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. భువనగిరిలో నూతనంగా ఏర్పాటు చేసిన కాకతీయ పాఠశాల యాజమాన్యం పై గతంలో అనేక ఆరోపణలు వచ్చాయని, ప్రస్తుతం మూడవ తరగతి చదువుతున్న విద్యార్థిని చితకబాదడం వారి అజ్ఞానానికి నిదర్శనమని ఆయన అన్నారు. కాకతీయ పాఠశాల యాజమాన్యం మహిళా ఉపాధ్యాయులను వేధించడం, ప్రైవేటు టీచర్లను శ్రమ దోపిడి చేయడం పరిపాటిగా మారిందని ఆయన అన్నారు. మూడవ తరగతి చదువుతున్న విద్యార్థిని కర్రతో చితకబాదిన టీచర్ తో క్షమాపణ చెప్పించడం, తల్లిదండ్రులను ప్రలోభ పెట్టడం, సమస్యను కప్పిపుచ్చడానికి ప్రయత్నం చేయడం సరికాదని ఆయన అన్నారు. భువనగిరి మండల విద్యాధికారి రంగరాజన్, జిల్లా విద్యాశాఖాధికారి బిక్షపతిలు కాకతీయ పాఠశాల పై సమగ్ర విచారణ జరిపించి విద్యా హక్కు చట్టాన్ని ఉల్లంఘించిన పాఠశాల పై కఠిన చర్యలు తీసుకోవాలని భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఆయన డిమాండ్ చేశారు.

# 'చలో కలెక్టరేట్'ను విజయవంతం చేయాలి

### బీడీ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి మోత్కూరి సుధీర్‌కుమార్




**తిమ్మాపూర్ ఆగస్టు 11 (తెలంగాణ వాణి ప్రతినిధి )**

ఆగస్టు 17న బీఎంఎస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న 'చలో కలెక్టరేట్' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీడీ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి మోత్కూరి సుధీర్‌కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం కరీంనగర్‌లోని బీఎంఎస్ కార్యాలయంలో జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికుల కనీస వేతనం రూ.30 వేలకు పెంచాలని, ఈఎస్‌ఐ వేతన పరిమితిని రూ.42 వేలకు, ఈపీఎఫ్ వేతన పరిమితిని రూ.30 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఈపీఎఫ్ కనీస పెన్షన్‌ను రూ.7,500కు పెంచి డీఏ అనుసంధానం చేయాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పపుల సురేష్, జిల్లా అధ్యక్షులు పసుల శ్రవణ్, కార్యదర్శి తొర్తి శ్రీనివాస్, గోంటి సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# చెట్లను నరికినందుకు జరిమానా విధించిన కార్యదర్శి

**కోరుట్ల రూరల్, ఆగస్టు 11 (తెలంగాణ వాణి)**



కోరుట్ల మండలంలోని సంగెం గ్రామ సంగమేశ్వర దేవాలయ ఆవరణలో ఉపాధి పథకంలో నాటిన టేకు చెట్లును గ్రామ వడ్డెర కులస్తులు నరికి వేయగా గ్రామ కార్యదర్శి శేఖర్ జరిమానా విధించారు. ఈ సందర్భంగా గ్రామ కార్యదర్శి శేఖర్ వడ్డెర కులస్తులకు 5 వేల రూపాయల జరిమాను విధించారు. సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ నరికిన చెట్లకు బదులుగా వేరే మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. గ్రామంలో చెట్లను నరకవద్దని వాటిని రక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చీటి స్వరూప వెంకట్రావు, ఉప సర్పంచ్ మహేష్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# సొంత ప్రభుత్వాన్నే నిందించిన గూడూరు స్వామిరెడ్డి

- హుజురాబాద్ జర్నలిస్టుల తీవ్ర ఆగ్రహం...
- నేటి నుంచి ఆందోళనలు ...

**హుజురాబాద్: ఆగస్టు 11, (తెలంగాణ వాణి)**



రాజకీయ లబ్ధి కోసం కాంగ్రెస్ పార్టీని వాడుకుని, ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పని చేసే జర్నలిస్టుల హక్కులను కాలరాస్తున్న కాంగ్రెస్ నాయకుడు గూడూరు స్వామిరెడ్డి నైజంపై హుజురాబాద్ జర్నలిస్ట్ లోకం నిప్పులు చెరిగింది. గత ప్రభుత్వ హయాంలో జర్నలిస్టులకు దక్కిన ఇండ్ల స్థలాల కేటాయింపుపై కోర్టు మెట్లు ఎక్కిన స్వామిరెడ్డి, సమస్యను సామరస్యంగా పరిష్కరించుకునేందుకు వెళ్లిన ప్రెస్ క్లబ్ ప్రతినిధులను తీవ్రంగా పరాభవించారు. సమస్య పరిష్కారం అటుంచి, తాను ప్రాతినిధ్యం వహిస్తున్న "కాంగ్రెస్ ప్రభుత్వం ఒక చెత్త ప్రభుత్వం.. దీనివల్ల ఏ పనీ కాదు" అంటూ బహిరంగంగా వ్యాఖ్యానించి తన ద్వంద్వ నీతిని బైటపెట్టుకున్నారు.

**పదవులు కావాలి.. జర్నలిస్టుల సంక్షేమం వద్దా?**

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ బాబు, మంత్రుల కాళ్ళు పట్టుకుని తన సతీమణి గూడూరు రాజేశ్వరిని మార్కెట్ చైర్మన్‌గా, కోడలు గూడూరు అంజలి ని మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్‌గా నామినేట్ చేయించుకున్న ఈ 'పదవుల వేటగాడు', జర్నలిస్టుల ఇండ్ల స్థలాల వద్దకు వచ్చేసరికి మాత్రం కక్షపూరితంగా వ్యవహరిస్తుండడం గమనార్హం. పదవుల కోసం ప్రభుత్వాన్ని వాడుకుంటూ, తీరా జర్నలిస్టులకు న్యాయం చేయమంటే సొంత ప్రభుత్వంపైనే విషం కక్కడంలో ఆయన అవకాశవాద రాజకీయం స్పష్టమవుతోంది.

**నేటి నుంచి ... సమరశంఖం!**

కనీస సంస్కారం లేకుండా బొకే ఇవ్వడానికి వచ్చిన విలేకరులను అవమానించి, జర్నలిస్టుల పొట్టకొట్టాలని చూస్తున్న స్వామిరెడ్డి వైఖరిపై హుజురాబాద్ ప్రెస్ క్లబ్ సమరశంఖం పూరించింది. ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు కాయిత రాములు, కామని రవీందర్ లు మాట్లాడుతూ.. ఈ నెల 12, బుధవారం నుంచి దశలవారీగా ఆందోళనలను ఉధృతం చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. స్వామిరెడ్డి కక్షసాధింపు చర్యలను, కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆయన చేసిన అనుచిత వ్యాఖ్యలను ఎండగడుతూ జర్నలిస్ట్ నేతలు పెద్ద ఎత్తున నిరసనకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ నేతలు కోరం సుధాకర్ రెడ్డి, నంబీ భరణికుమార్, కేదాసి శ్రీధర్, టేకుల సాగర్, ఎడ్ల కుమార్, నిమ్మటూరి సాయి కృష్ణ, పబ్బ తిరుపతి, మచ్చిక చందు, గోపగాని మహేష్, ఎస్టీవీ రాజు, పోతరాజు సంపత్, నాగవెల్లి రాజు, భారత రజనీకాంత్ తదితరులు పెద్ద ఎత్తున నిరసనకు పిలుపునిచ్చారు. కలం బలాన్ని తక్కువ అంచనా వేసి జర్నలిస్టుల హక్కులపై దెబ్బకొట్టాలని చూస్తే, రాజకీయంగా ఏవిధంగా బుద్ధి చెప్పాలో స్పష్టమైన పోరాట కార్యాచరణ ద్వారా చూపిస్తామని అధ్యక్ష, కార్యదర్శులు హెచ్చరించారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియ 100 శాతం పూర్తి

### జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

**మెదక్ జిల్లా ఆగస్టు 11:( తెలంగాణ వాణి ప్రతినిధి )**



ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా మెదక్ జిల్లా ఓటర్లకు సంబంధించిన ఎన్యూమరేషన్ ప్రక్రియ 100 శాతం పూర్తయిందని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం జూన్ 25వ తేదీన ప్రారంభమైందని తెలిపారు. తొలి దశలో జూన్ 25 నుంచి జూన్ 30వ తేదీ వరకు ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. అనంతరం జూలై 1 నుంచి ఆగస్టు 10వ తేదీ వరకు బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి పూర్తి చేసిన ఎన్యూమరేషన్ ఫారాలను సేకరించడంతో పాటు ఓటర్ల వివరాల పరిశీలన, ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను చేపట్టారని తెలిపారు. ఎన్యూమరేషన్ ఫారాల సేకరణ, పరిశీలన, డిజిటలైజేషన్ ప్రక్రియను మెదక్ జిల్లాలో నూరు శాతం పూర్తి చేసినట్లు వెల్లడించారు. మెదక్ నియోజకవర్గంలో మొత్తం 2,20,427 మంది ఓటర్లు ఉండగా, వారిలో 2,01705 మంది ఓటర్ల ఎన్యూమరేషన్ ఫారాలను డిజిటలైజేషన్ చేసినట్లు తెలిపారు. ఇది మొత్తం ఓటర్లలో 91.51 శాతంగా ఉందని పేర్కొన్నారు. మిగిలిన 18,722 మంది ఓటర్లను అన్‌కలెక్టబుల్‌గా గుర్తించినట్లు తెలిపారు. వీరిలో 5431 మంది మరణించిన వారు, 3433 మంది డబుల్ ఎంట్రీలు ఉన్నవారు, 8948 మంది శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు తరలివెళ్లిన వారు,874 మంది ఆచూకీ లభించని వారు ఉన్నారని,36 అదర్స్ గా ఉన్నారని వెల్లడించారు. అన్‌కలెక్టబుల్‌గా గుర్తించిన వారి శాతం 8.49 శాతంగా ఉందన్నారు.

అలాగే నర్సాపూర్ నియోజకవర్గంలో మొత్తం 232713 మంది ఓటర్లు ఉండగా, వారిలో 20,8499 మంది ఓటర్ల ఎన్యూమరేషన్ ఫారాలను డిజిటలైజేషన్ చేసినట్లు తెలిపారు. ఇది మొత్తం ఓటర్లలో 89.59 శాతంగా ఉందని పేర్కొన్నారు. మిగిలిన 24,214 మంది ఓటర్లను అన్‌కలెక్టబుల్‌గా గుర్తించినట్లు తెలిపారు. వీరిలో 7735 మంది మరణించిన వారు, 3414 మంది డబుల్ ఎంట్రీలు ఉన్నవారు, 12153 మంది శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు తరలివెళ్లిన వారు, 634 మంది ఆచూకీ లభించని వారు ఉన్నారని వెల్లడించారు. 278 అదర్స్ గా అన్‌కలెక్టబుల్‌గా గుర్తించిన వారి శాతం 10.41 శాతంగా ఉందన్నారు. డిజిటలైజేషన్ పూర్తయిన వారి శాతం, వివిధ కారణాలతో అన్‌కలెక్టబుల్‌గా గుర్తించిన శాతం కలిపి మెదక్ ఎస్ఐఆర్ ఎన్యూమరేషన్ ప్రక్రియ 100 శాతం పూర్తయిందని కలెక్టర్ ప్రతిమ సింగ్ స్పష్టం చేశారు. ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్ణీత గడువులో సమర్థవంతంగా పూర్తి చేసేందుకు కృషి చేసిన ఎన్నికల అధికారులు, ఈఆర్ఓ, ఏఈఆర్ఓలు, సూపర్‌వైజర్లు, బీఎల్ఓలను జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ అభినందించారు.

# పారదర్శకంగా చేయూత పెన్షన్లు దరఖాస్తుల స్వీకరణ

- చేయూత పెన్షన్ల కోసం హెల్ప్ డెస్క్ ఏర్పాటు
- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

**మెదక్ జిల్లా ఆగస్టు 11 :(తెలంగాణ వాణి ప్రతినిధి)**



ప్రభుత్వం నూతనంగా అందించే 7 రకాల చేయూత పెన్షన్ల కు అర్హులైన వారి దరఖాస్తుల స్వీకరించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం రోజున జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశంలో జిల్లా అధికారులు, ఏం పి డి ఓ లు, మండల స్పెషల్ అధికారులతో గూగుల్ మీట్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ... ప్రభుత్వం ఈ నెల 15 నుంచి నూతనంగా ఇచ్చే చేయూత పెన్షన్ల కోసం దరఖాస్తులను పరిశీలించి, అర్హులైన వారిని గుర్తించాలని, ప్రజా ప్రతినిధుల నుంచి, ప్రజావాణి కార్యక్రమంలో పెన్షన్ల కోసం వచ్చిన దరఖాస్తులను తక్షణమే ఎంట్రీ చేయాలన్నారు. చేయూత పెన్షన్ల దరఖాస్తుల కోసం హెల్ప్ డెస్క్ నెంబర్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఏం పి డి ఓ కార్యాలయం, మున్సిపల్ ఆఫీస్ వద్ద చేయూత పెన్షన్ల కోసం ప్రజలకు అవగాహన కల్పించేలా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని సూచించారు. వృద్ధాప్య పింఛన్లు మరియు బీడీ కార్మికుల పెన్షన్లు మినహాయించి మిగతా పెన్షన్ల దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలన్నారు. వృద్ధాప్య , బీడీ కార్మికుల పింఛన్లపై ప్రభుత్వం అనుమతించిన తర్వాత వాటిని పరిష్కరించాలన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధుల సమన్వయంతో చేయూత పెన్షన్ల దరఖాస్తులను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు , జడ్పీ సీఈఓ ఎల్లయ్య , జిల్లా అధికారులు తాహాసిల్దార్లు, ఎంపీడీవోలు, మండల ప్రత్యేక అధికారులు, ఏపీవోలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలకు బిజెపి నాయకులు కొండ మీరతాయి సహాయం

**నాగిరెడ్డి పేట మండలం ఆగస్టు 11:( తెలంగాణ వాణి ప్రతినిధి)**



నాగిరెడ్డిపేట మండలంలోని ధర్మ రెడ్డి గ్రామ పరిధిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మరమతులలో భాగంగా మంగళవారం రోజున మండల బిజెపి నాయకురాలు కొండ మీరతాయి నిన్ను మనసుతో పెయింటింగ్ బకెట్లను అందజేశారు . కొండ మీరా తాయి తమవంతుగా పాఠశాలకు అక్షరాల 28 వేల రూపాయల విలువచేసే పెయింటింగ్ బకెట్లను సర్పంచ్ గొల్లపల్లి లక్ష్మీ - నారాయణ ఆధ్వర్యంలో అందజేశారు . ఈ సందర్భంగా మండల బిజెపి నాయకురాలు మీరాతాయి మాట్లాడుతూ..... బడిని బాగు చేయడం అంటే గుడిని బాగు చేయడంతో సమానంగా భావించానని తెలిపారు . నేటి బాలలే రేపటి పౌరులు కాబట్టి పాఠశాల అంధకారంగా ఆకర్షనీయంగా పాఠశాల తీర్చిదిద్దితే విద్యార్థులకు ఆకర్షనీయంగా ఉంటుంది కాబట్టి ఇలాంటి కార్యక్రమాన్ని చేపడుతున్నామని తెలిపారు . ఇట్టి కార్యక్రమంలో భాగంగా గ్రామ పాలకవర్గం బిజెపి మండల యువ మోర్చా అధ్యక్షులు రాజు , ఎస్సీ మోర్చా అధ్యక్షులు మల్లేశం , పాఠశాల సిబ్బంది , గ్రామ పెద్దలు , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు .

# ఫిట్నెస్ లారీల నుంచి రూ.1,700 వసూళ్లు..?

### - కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ రవాణా శాఖ కార్యాలయంలో కలకలం

**తిమ్మాపూర్ ఆగస్టు 11 ( తెలంగాణ వాణి ప్రతినిధి )**




కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని రవాణా శాఖ కార్యాలయంలో నిబంధనలకు విరుద్ధంగా వసూళ్లు జరుగుతున్నాయనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. కార్యాలయానికి నిత్యం ఫిట్నెస్ కోసం వచ్చే లారీల యజమానుల నుంచి, అక్కడ తాత్కాలిక సేవల నిమిత్తం నియమించుకున్న ప్రైవేట్ వ్యక్తులు అనధికారికంగా వసూళ్లకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది.ఫిట్నెస్ ప్రక్రియ పూర్తి చేయడానికి ఒక్కో లారీ నుంచి రూ.1,700 చొప్పున అదనంగా వసూలు చేస్తున్నారని వాహనదారులు తీవ్రంగా ఆరోపిస్తున్నారు.ఈ అదనపు వసూళ్లు కార్యాలయంలోనే ఎవరికి భయపడకుండా బహిరంగంగా సాగుతున్నాయని బాధితులు వాపోతున్నారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం చెల్లించాల్సిన అధికారిక ఫీజుల వివరాలను కార్యాలయంలో స్పష్టంగా ప్రదర్శించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా రవాణా శాఖ ఉన్నతాధికారులు స్పందించి, ఈ అనధికారిక వసూళ్లపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని వాహనదారులు, లారీల యజమానులు కోరుతున్నారు.



# ఉన్నత పాఠశాలలను అకస్మికంగా సందర్శించిన జిల్లా విద్యాశాకాధికారి

**రాజపేట ఆగస్టు: 11(తెలంగాణ వాణి విలేఖరి)**

యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండల కేంద్రంలో మంగళ వారం రోజు మధ్యాహ్నం యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాశాఖాధికారి బొల్లారం భిక్షపతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో జరుగుతున్న విద్యా కార్యక్రమాలను పరిశీలించారు. తరగతి గదిలో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను నేరుగా పరీక్షించారు. విద్యార్థులను వివిధ అంశాలపై ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. తర్వాత ఉపాధ్యాయుల టీచింగ్ డైరీ లను , వారు రాసిన పీరియడ్ ప్రణాళికలను పరిశీలించారు. వాటితో పాటు విద్యార్థులు రాసిన పరీక్షా పత్రాలను పరిశీలించి విద్యార్థులకు ఉపాధ్యాయులకు తగిన సూచనలు అందించారు. విద్యార్థుల (ఫేషియల్ రికగ్నైజేషన్ సిస్టమ్) ద్వారా విద్యార్థుల హాజరును మధ్యాహ్న బోజనాన్ని తనిఖీ చేశారు . అనంతరం పక్కనే ఉన్న బాలికల ఉన్నత పాఠశాల ను కూడా సందర్శించి విద్యార్థులకు ఉపాధ్యాయులకు ప్రత్యేక సూచనలు ఇచ్చారు. పాఠశాలల నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ ప్రభుత్వం పాఠశాలల బలోపేతానికి అందరూ కృషి చేయాలని నాణ్యమయిన విద్య అందించాలని ఉత్తమ పలితాల కోసం తగిన ప్రణాళికలతో ముందుకు వెళ్ళాలని, ప్రభుత్వ పాఠశాలల పట్ల ప్రజలకు నమ్మకం కలిగించాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు టి. రాజు , కిరణ్మయి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆగస్టు 31లోపు చేయూత పెన్షన్లకు దరఖాస్తు చేసుకోవాలి

### -- ఎంపీడీవో వోదెల రామకృష్ణ

**కోరుట్ల రూరల్, ఆగస్టు 11 (తెలంగాణ వాణి):**

చేయూత సామాజిక భద్రతా పింఛన్ల పథకం కింద కొత్త పింఛన్ల కోసం అర్హులు ఆగస్టు 31లోపు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో వోదెల రామకృష్ణ సూచించారు. మొదటి దశలో వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, గీత, చేనేత కార్మికులు, ఫైలేరియా, థలసేమియా, సికిల్ సెల్, హీమోఫీలియా బాధితులకు ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు. ప్రజాపాలన, గ్రామసభలు, ప్రజావాణిలో ఇప్పటికే దరఖాస్తు చేసిన వారు మళ్లీ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదన్నారు. కొత్తగా దరఖాస్తు చేసుకునే వారు అవసరమైన ధ్రువపత్రాలతో గ్రామపంచాయతీ కార్యదర్శుల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తులను చేయూత పోర్టల్‌లో నమోదు చేసి, క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం జిల్లా కలెక్టర్ ఆమోదంతో పింఛన్లు మంజూరు చేస్తారని తెలిపారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన మైనంపల్లి హనుమంతరావు



**మెదక్ జిల్లా ఆగస్టు 11:( తెలంగాణ వాణి ప్రతినిధి)**

మెదక్ జిల్లా పాపన్నపేట మండలానికి చెందిన మాజీ ఎంపీటీసీ ఆకుల శ్రీనివాస్ సోదరులు ఆకుల కృష్ణ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయం తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు , రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు మైనంపల్లి హనుమంతరావు గ్రామానికి వచ్చి బాధ్యత కుటుంబానికి పరామర్శించి, సంఘీభావం తెలిపారు . బాధిత కుటుంబానికి ఎల్లవేళలా రుణపడి ఉంటామని తెలిపారు . ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు అండగా ఉంటూ రూ,,2,00,000/- నగదు రూపంలో అందజేశారు . ఈ సందర్భంగా మైనంపల్లి హనుమంతరావు మాట్లాడుతూ..... కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కాపాడుకునే బాధ్యత నాది . ప్రతి నాయకుడికి అండగా నిలుస్తానని తెలిపారు . ఇట్టి కార్యక్రమంలో భాగంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరేందర్ గౌడ్ , నియోజకవర్గ నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

## టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ స్టేట్ జనరల్ సెక్రటరీగా వింజమూరి శేఖర్







ORDER COPY

Date: 20.07.2026

Dear Vinjamuri Shekhar,

I am pleased to inform you that you have been appointed as the State General Secretary, TPCC SC Department, with immediate effect.

I am confident that you will give your best to further strengthen the TPCC SC Department in the State and make it more vibrant and effective.

(Dr. Kavvampally Satyanarayana)

**డిండి ఆగస్టు 11( తెలంగాణ వాణి ప్రతినిధి )**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ ) ఎస్సీ డిపార్ట్మెంట్ స్టేట్ జనరల్ సెక్రటరీగా డిండి మండలం నిజాం నగర్ గ్రామానికి చెందిన వింజమూరు శేఖరు ను నియమించినందుకు కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానానికి, టీపీసీసీ నాయకత్వానికి, ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర చైర్మన్ మరియు మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ కి మరియు దేవరకొండ ఎమ్మెల్యే గౌరవ నేనావత్ బాలు నాయక్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.నాపై విశ్వాసం ఉంచి ఇంతటి ముఖ్యమైన బాధ్యతను అప్పగించడం నాకు ఎంతో గౌరవంగా, బాధ్యతగా భావిస్తున్నాను. పార్టీ నాయకత్వం నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా అంకితభావంతో పనిచేస్తాను. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, భారత రాజ్యాంగం అందించిన సామాజిక న్యాయం, సమానత్వం, స్వేచ్ఛ, సోదరభావం అనే విలువలకు కట్టుబడి పనిచేస్తూ, ఎస్సీ వర్గాల హక్కులు, సంక్షేమం, అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తాను.రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ డిపార్ట్మెంట్‌ను మరింత బలోపేతం చేయడం, పార్టీ కార్యకర్తలను సమన్వయం చేయడం, ఎస్సీ వర్గాల సమస్యలను పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకెళ్లడం, వాటి పరిష్కారం కోసం ప్రజల తరపున నిబద్ధతతో పనిచేయడం నా ప్రధాన లక్ష్యాలుగా పనిచేస్తాను.నాపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన పార్టీ నాయకత్వానికి, నాకు ఎల్లప్పుడూ అండగా నిలిచిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు.పార్టీ బలోపేతం కోసం, ఎస్సీ వర్గాల అభ్యున్నతి కోసం, సామాజిక న్యాయం కోసం మరింత బాధ్యతతో, నిబద్ధతతో పనిచేస్తానని ఈ సందర్భంగా హామీ ఇస్తున్నాను.

## స్పష్టత లేని చదువుతో పోటీప్రపంచంలోరాణించడం సాధ్యం కాదు.

**ఆచార్య పి.సతీష్ కుమార్.**



**హుస్నాబాద్ ఆగస్టు 11(తెలంగాణ వాణి ఆర్.సి)**

హుస్నాబాద్ప్రభుత్వ డిగ్రీ కళాశాల లోవాణిజ్యశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ట్యాలీ ఈఆర్‌పీ ద్వారా కంప్యూటరైజ్డ్ అకౌంటింగ్ అంశంపై మూడు రోజుల కార్యశాలనుప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆచార్య సతీష్‌కుమార్ మాట్లాడుతూ శాస్త్ర, సాంకేతిక రంగాల్లో వస్తున్న మార్పులను గమనిస్తూ విద్యార్థులు అందుకు అనుగుణంగా తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. దార్శనికత, స్పష్టత లేని చదువుతోపోటీప్రపంచంలో రాణించడంసాధ్యంకాదన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ విజయగిరి భిక్షపతి మాట్లాడుతూ విద్య అనేది నిరంతర అభ్యసన ప్రక్రియ అని, ప్రతి ఒక్కరూ నిత్య విద్యార్థులేనని తెలిపారు. ఆన్‌లైన్ చెల్లింపులు, ఇంటర్నెట్ సేవల విస్తరణ తో వాణిజ్యశాస్త్ర పరిధి పెరిగిందని, ట్యాలీ సాఫ్ట్‌వేర్ ద్వారా ఖాతాల నిర్వహణ సులభతరం అవుతుందనివివరించారు. రిసోర్స్ పర్సన్ డా. డి. హరికాంత్ మాట్లాడుతూ డిజిటల్ విప్లవంతో లావాదేవీలు ఆన్‌లైన్‌లోనే జరుగుతున్న నేపథ్యంలో ఖాతాలు, జీఎస్టీ, వ్యాపార కార్యకలాపాలనిర్వహణకు ట్యాలీ సాఫ్ట్‌వేర్‌పై విద్యార్థులుపట్టుసాధించాలని సూచించారు. ఈ నెల 11 నుంచి 13 వరకు జరిగే కార్యశాలలో విద్యార్థులు చురుకుగా పాల్గొని నైపుణ్యాలను పెంపొందించుకోవాలని కన్వీనర్ డా. వి.చంద్రమౌళి కోరారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థినికి అండగా నిలిచిన ఉపాధ్యాయులు, విద్యార్థులు

**రూ.35,100 ఆర్థిక సహాయం అందజేత.**



**పెద్దపల్లి జిల్లా, ఆగస్టు 11 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి)**

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం గోలివాడ ఎంపీయూపీఎస్ పాఠశాలలో రెండో తరగతి చదువుతున్న జక్కుల రితిక తండ్రి జక్కుల సతీష్ గత నెల అనారోగ్యంతో అకాల మరణం చెందారు. దీంతో తండ్రిని కోల్పోయిన చిన్నారి కుటుంబానికి పాఠశాల విద్యార్థులు, విద్యార్థినులు, ఉపాధ్యాయులు తమ వంతు సహాయాన్ని అందించేందుకు ముందుకు వచ్చారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు విరాళాలు సేకరించగా, వారికి తోడుగా జడ్పీహెచ్ఎస్ అంతర్గాం ప్రధానోపాధ్యాయులు ఏకాంబరం, ఎంఈఓ ఎం.సంగీత కూడా ఆర్థిక సహాయం అందించారు. అందరి సహకారంతో మొత్తం రూ.35,100 సేకరించారు.సేకరించిన మొత్తంతో చిన్నారి జక్కుల రితిక పేరు మీద పోస్టాఫీస్‌లో సుకన్య సమృద్ధి అకౌంట్ ప్రారంభించి, ఆ ఖాతా వివరాలను ఆమె తల్లి జక్కుల సుస్మితకు అందజేశారు. తండ్రిని కోల్పోయిన చిన్నారికి ఆర్థిక భరోసా కల్పించేందుకు పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు ముందుకు రావడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. చిన్నారి భవిష్యత్తుకు ఈ మొత్తం ఉపయోగపడేలా సుకన్య సమృద్ధి ఖాతాలో జమ చేయడం పట్ల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జొన్నల రవీందర్, గోలివాడ సర్పంచ్ చంద్రారెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ దిగ్గజాలకు ఊడిగం చేయడమే మోడీ పనా?

- **దేశ సంపదను దోచిపెడుతుంటే ప్రజలు ప్రశ్నించాలి**
- **సీపీఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్**



**శంకరపట్నం, ఆగస్టు 11 (తెలంగాణవాణి)**

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్, పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తూ దేశ సంపదను వారికి దోచిపెడుతోందని సీపీఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ ఆరోపించారు. బీజేపీ ప్రభుత్వ విధానాలను ప్రజలకు వివరించేందుకు సీపీఐ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రచార జాతా మంగళవారం శంకరపట్నం మండలానికి చేరుకుంది. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి పిట్టల సమ్మయ్య ఆధ్వర్యంలో బైక్ ర్యాలీతో జాతాకు తాడికల్ గ్రామంలో ఘన స్వాగతం పలికారు. అనంతరం అనంతరం మండల కేంద్రం కేశవపట్నంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద నిర్వహించిన సభలో శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రతిపక్ష నాయకులపై ఐటీ, ఈడీ, సీబీఐ, సీఐడీ సంస్థలను ప్రయోగించి వేధిస్తున్నారని, వారే బీజేపీలో చేరిన తర్వాత అవినీతిపరులు నీతివంతులుగా ఎలా మారుతారని ప్రశ్నించారు. రైతు వ్యతిరేక చట్టాలకు వ్యతిరేకంగా రైతులు పోరాడి 750 మందికి పైగా ప్రాణాలు కోల్పోయిన అనంతరం కేంద్ర ప్రభుత్వం ఆ చట్టాలను రద్దు చేసిందని గుర్తుచేశారు. ప్రభుత్వంపై ఉద్యమాలు చేస్తేనే ప్రజలకు న్యాయం జరుగుతుందని, కార్మిక వ్యతిరేక విధానాలు, సమ్మె హక్కును తొలగించే ప్రయత్నాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. నిత్యావసర వస్తువులు, పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలు పెంచి సామాన్య ప్రజలపై కేంద్రం పెనుభారం మోపుతోందని విమర్శించారు. బీజేపీ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రాకుండా ప్రజలు మార్పు కోరుకోవాలని కోరుతూ, సీపీఐ జాతీయ సమితి పిలుపు మేరకు సెప్టెంబర్ 1న ఢిల్లీలో నిర్వహించే ఆందోళనకు పార్టీ శ్రేణులు భారీగా తరలిరావాలని పంజాల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొన్నగంటి కేదారి, అందే స్వామి కార్యవర్గ సభ్యులు బోయిన అశోక్ టేకుమల్ల సమ్మయ్య నాగెల్లి లక్ష్మారెడ్డి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కటికరెడ్డి బుచ్చన్న యాదవ్ మహిళా సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బీర్ల పద్మ, గొట్ట అంజలి యువజన సంఘం నాయకులు కసిబోజుల సంతోష్ చారి, సందీప్ స్వాతి, విష్ణు రేగుల కుమార్, బొజ్జ సదానందం, గోదారి లక్ష్మణ్, అడితం రమేష్, సోదరుల లింగయ్య శంకరయ్య, దేవనూరు కొమురయ్య, బాడిస లింగన్న ఎండి. కాజా బాషా, కన్నం సదానందం పొనుగంటి సదానందం పాల్గొన్నారు.

## వల్బపూర్‌లో భూ తగాదా.. అన్నదమ్ముల మధ్య వివాదం

- **20 ఏళ్ల క్రితం పంచుకున్న భూమిని మళ్లీ పంచాలంటూ తమ్ముడు**
- **వివాదం సృష్టిస్తున్నాడని అన్న ఆరోపణ**



**వీణవంక, ఆగస్టు 11, (తెలంగాణ వాణి ప్రతినిధి) :**

కరీంనగర్ జిల్లా వీణవంక మండలం వల్బపూర్ గ్రామంలో ముగ్గురు అన్నదమ్ముల మధ్య భూ వివాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన వీరవేణి శ్రీనివాస్, రవి, దేవేందర్‌లకు సంబంధించిన భూమిని సుమారు 20 సంవత్సరాల క్రితం పరస్పర అంగీకారంతో పంచుకున్నామని శ్రీనివాస్ తెలిపారు.తమ ముగ్గురికి చెరో మూడు ఎకరాల చొప్పున భూమి పంపకం జరిగి, అనంతరం పట్టాలు కూడా చేయించుకున్నామని ఆయన పేర్కొన్నారు. అప్పట్లో చీటీలు వేసే పద్ధతిలో రెండుసార్లు భూమిని పంచగా, తన తమ్ముడు రవీందర్‌కు రావాల్సిన వాటా యథావిధిగా వచ్చిందని శ్రీనివాస్ తెలిపారు. అయితే, 20 సంవత్సరాల తర్వాత మళ్లీ భూమిని పంచాలని రవీందర్ కోరుతున్నారని, ఇందుకు తాను అంగీకరించకపోవడంతో వివాదం ప్రారంభమైందని శ్రీనివాస్ ఆరోపించారు. ఈ క్రమంలో తన భూమికి సంబంధించిన ఫ్యూజులు, స్టార్టర్లు, ఇతర వ్యవసాయ సామగ్రిని ఎత్తుకెళ్లారని ఆయన ఆరోపించారు.ఈ ఘటనపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు శ్రీనివాస్ తెలిపారు. అనంతరం పోలీసుల సమక్షంలో పెద్దమనుషులతో కలిసి ఇరు వర్గాలతో చర్చలు జరిగినప్పటికీ, సమస్యకు పూర్తిస్థాయి పరిష్కారం లభించలేదని పేర్కొన్నారు.తనను వరుసగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని, భూమికి సంబంధించిన పత్రాలను పరిశీలించి వాస్తవ పరిస్థితులను నిర్ధారించి తనకు న్యాయం చేయాలని శ్రీనివాస్ అధికారులను కోరారు. తనకు కుమారుడు, కుమార్తె ఉన్నారని, తమ కుటుంబానికి వ్యవసాయమే ప్రధాన జీవనాధారమని, భూమి లేకుండా జీవనం సాగించడం కష్టమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భూమి వివాదంపై పోలీసులు సమగ్ర విచారణ చేపట్టి, ఇరు వర్గాల పత్రాలను పరిశీలించియి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.



## ఎల్లమ్మ ఆలయం బోనాలలో పాల్గొన్న మెట్టు కుమార్ యాదవ్

**పటాన్ చెరు, ఆగస్టు 11, (తెలంగాణ వాణి):**

పటాన్ చెరు లోని ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో గల శ్రీ ఎల్లమ్మ తల్లి ఆలయ బోనాల ఉత్సవాలలో ముఖ్యఅతిథిగా పటాన్ చెరు తాజా మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెట్టు కుమార్ యాదవ్ అమ్మవారిని దర్శించుకుని బోనాల ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి ల, కొమర గూడెం వెంకటేష్, ఆల్విన్ కాలనీ ప్రెసిడెంట్ సత్యనారాయణ, టీంకు, రాము ముదిరాజ్, అజ్మత్ అజ్జు, అఫ్జల్, స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు. అనంతరం నాయికోటి బస్తీలో ఏర్పాటుచేసిన విందు కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్

## కౌశిక్ రెడ్డి పద్ధతి మార్చుకోకపోతే రాళ్ల దెబ్బలు తప్పవు: వొడితల ప్రణవ్

**డబుల్ బెడ్‌రూం ఇళ్ల విషయంలో దొంగ డ్రామాలు చేస్తున్నారని విమర్శ**



**జమ్మికుంట, ఆగస్టు 11, (తెలంగాణ వాణి ప్రతినిధి) :**

హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధి విషయంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పద్ధతి మార్చుకోవాలని, లేనిపక్షంలో ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదుర్కోవాల్సి వస్తుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ హెచ్చరించారు. డబుల్ బెడ్‌రూం ఇళ్ల విషయంలో కౌశిక్ రెడ్డి దొంగ డ్రామాలు చేస్తున్నారని ఆయన విమర్శించారు.జమ్మికుంట మండలం గండ్రపల్లి గ్రామంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ప్రణవ్ మాట్లాడుతూ.. ఎమ్మెల్సీగా, ప్రభుత్వ విప్‌గా సుమారు రెండున్నరేళ్లు అధికారంలో ఉన్న కౌశిక్ రెడ్డి పేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లను ఎందుకు పంపిణీ చేయలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అబద్ధాలను పదేపదే ప్రచారం చేస్తే అవే నిజాలవుతాయని కౌశిక్ రెడ్డి భ్రమలో ఉన్నారని విమర్శించారు.2017లో డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాలను సగంలోనే వదిలేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం మంత్రులు, ఇన్‌చార్జి మంత్రుల సహకారంతో నిధులు మంజూరు చేయించి ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసి ప్రస్తుతం గృహప్రవేశాలు నిర్వహిస్తున్నామని ప్రణవ్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇళ్లు అందిస్తుంటే కౌశిక్ రెడ్డి ఓర్వలేక అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆరోపించారు.ప్రభుత్వ కార్యక్రమాల్లో ఎమ్మెల్యేగా హుందాతనంగా వ్యవహరించాల్సిన ప్రజాప్రతినిధి మంత్రుల సమక్షంలో వ్యవహరించిన తీరు హుజురాబాద్ నియోజకవర్గం పరువు తీసేలా ఉందని ప్రణవ్ మండిపడ్డారు. ఇలాంటి చర్యలు పునరావృతమైతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.ఎమ్మెల్సీగా, ప్రభుత్వ విప్‌గా, ప్రస్తుతం ఎమ్మెల్యేగా కౌశిక్ రెడ్డి పూర్తిస్థాయిలో విఫలమయ్యారని ప్రణవ్ విమర్శించారు. సోషల్ మీడియాలో ప్రచారం చేసుకోవడం తప్ప ప్రజల బాగోగులపై ఆయనకు ధ్యాస లేదన్నారు. హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధి కోసం తాము నిత్యం మంత్రులు, అధికారులతో మాట్లాడి నిధులు తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు.కాంగ్రెస్ ప్రభుత్వంతోనే హుజురాబాద్ నియోజకవర్గం సమగ్ర అభివృద్ధి సాధ్యమని ప్రణవ్ పేర్కొన్నారు. ప్రస్తుతం పంపిణీ చేసిన డబుల్ బెడ్‌రూం ఇళ్లతో పాటు జమ్మికుంట, హుజురాబాద్, బుజునూర్ గ్రామాల్లో నిర్మించిన ఇళ్లకు అవసరమైన నిధులు కేటాయించి అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లు మంజూరు చేస్తామని తెలిపారు. అర్హులైన ప్రజలకు సంక్షేమ పథకాలను కూడా అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సమావేశంలో జమ్మికుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పరశురాం, పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్, హుజురాబాద్ మండల అధ్యక్షుడు కిరణ్, వ్యవసాయ మార్కెట్ చైర్‌పర్సన్ స్వప్న-సదానందం, వైస్ చైర్మన్ సత్తిరెడ్డి, డైరెక్టర్లు, మహిళా మండల అధ్యక్షురాలు స్వప్న, మహిళా నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వీవోఏ మండల అధ్యక్షుడిగా తుపాకుల రాజేశం



**కోరుట్ల రూరల్, ఆగస్టు 11 (తెలంగాణ వాణి):**

కోరుట్ల మండల వీవోఏల సంఘం అధ్యక్షుడిగా తుపాకుల రాజేశం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా రాస మల్ల హరీష్, కార్యదర్శిగా దొమ్మటి మమత, కోశాధికారిగా ముధం రమ, సహాయ కార్యదర్శిగా ఆసంలత ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వీవోఏలు పాల్గొన్నారు.

## పరిశోధన ప్రచురణ నైతికతపై గీతం ప్రొఫెసర్ మార్గదర్శనం



**పటాన్ చెరు, ఆగస్టు 11, (తెలంగాణ వాణి):**

హైదరాబాదు లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, స్కూల్ ఆఫ్ సీఎస్ఈ, కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ప్రొఫెసర్ ప్రీతి అంబరీష్ పర్వేకర్ కొల్హాపూర్ (మహారాష్ట్ర)లోని డి వై పాటిల్ వ్యవసాయ, సాంకేతిక విశ్వవిద్యాలయం పరిశోధన ప్రచురణ నైతికత అనే అంశం నిర్వహించిన ఒకరోజు అధ్యాపక వికాస కార్యక్రమం (ఎఫ్.డీ.పీ)లో ముఖ్య వక్తగా పాల్గొని, ఉపన్యసించారు. న్యూఢిల్లీకి చెందిన ఇండియన్ సొసైటీ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఐఎస్టీఈ) సహకారంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఆమె సదస్యుల కు మార్గదర్శనం చేసినట్టు మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. నైతిక పరిశోధన, విద్వత్ ప్రచురణల ప్రాముఖ్యతపై డాక్టర్ పర్వేకర్ దృష్టి సారించినట్టు తెలిపారు. పరిశోధన సమగ్రత, ప్రచురణ నైతికత, సాహిత్య చోరీ నివారణ, పీర్ రివ్యూ, బాధ్యతాయుతమైన పరిశోధన ప్రవర్తన, నాణ్యమైన పరిశోధనను ప్రచురించడానికి ఉత్తమ పద్ధతులు వంటి కీలక అంశాలను ఆమె ప్రముఖంగా ప్రస్తావించినట్టు పేర్కొన్నారు. అధ్యాపక సభ్యులు, పరిశోధనా పండితులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని, విద్యా పరిశోధనలో ఉన్నత నైతిక ప్రమాణాలను పాటించడంపై వారు వక్తతో చురుకుగా సంభాషించినట్టు తెలిపారు. ఈ ముఖాముఖి కార్యక్రమం, శాస్త్రీయ ప్రచురణల లో సమగ్రత, పారదర్శకత, జవాబుదారీతనం ప్రాముఖ్యతను నొక్కి చెప్పిందన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు సంగ్రామ్ పాటిల్, నిర్వాహక కమిటీతో పాటు అందులో పాల్గొన్న వారందరికీ డాక్టర్ పర్వేకర్ ధన్యవాదాలు తెలియజేసిందన్నారు. ఇటువంటి ఎఫ్.డీ.పీ.లు నైతిక పరిశోధన పద్ధతులను బలోపేతం చేస్తాయని, జ్ఞాన వినిమయాన్ని ప్రోత్సహిస్తాయని, సహకార అభ్యాసం ద్వారా విద్యా నైపుణ్యాన్ని పెంపొందిస్తాయని ఆమె అభిప్రాయపడినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పటాన్ చెరు ప్రభుత్వ ఆసుపత్రి కరెంటు కష్టాలపై ఎమ్మెల్యే జిఎంఆర్ సీరియస్

- **విద్యుత్ సమస్యపై అధికారుల తీరుపై ఆగ్రహం**
- **జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే.**
- **తక్షణమే 4 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి..**
- **నిధులు విడుదలైన వెంటనే వైరింగ్ పనులు పూర్తి చేయాలని ఆదేశం..**
- **త్వరలో ఆసుపత్రి అభివృద్ధి సలహా కమిటీ సమావేశం**



**పటాన్ చెరు, ఆగస్టు 11, (తెలంగాణ వాణి):**

స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో విద్యుత్ సమస్యలు తలెత్తి రోగులు ఇబ్బందులు పడుతున్న ఘటనపై పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి (జిఎంఆర్) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేద, మధ్యతరగతి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని వసతులను అందుబాటులో ఉంచాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్పష్టం చేశారు. మంగళవారం ఉదయం తన క్యాంపు కార్యాలయంలో ఆసుపత్రి ఆర్ఎంఓ శ్రీనివాస్, వైద్యులు, ఆసుపత్రి అభివృద్ధి సలహా సంఘం సభ్యులతో ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రత్యేకంగా సమీక్ష సమావేశం నిర్వహించారు. సోమవారం ఆసుపత్రిలో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో పాటు జనరేటర్ పనిచేయకపోవడం వల్ల రోగులు, వారి సహాయకులు ఎదుర్కొన్న ఇబ్బందులపై ఆయన అధికారులను ఆరా తీశారు. ఆసుపత్రిలో విద్యుత్ సమస్య తలెత్తినా, జనరేటర్ పనిచేయక పోయినా ఈ విషయం నా దృష్టికి ఎందుకు తీసుకురాలేదు?" అంటూ అధికారులను ఎమ్మెల్యే ప్రశ్నించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యవసర వైద్య సేవలు అందించే సమయంలో విద్యుత్ అంతరాయం ఏర్పడటం, ప్రత్యామ్నాయంగా ఉండాల్సిన జనరేటర్ కూడా పనిచేయకపోవడం ఏమాత్రం సమర్థనీయం కాదని ఆయన స్పష్టం చేశారు. ఆసుపత్రి మొత్తం విద్యుత్ వైరింగ్‌ను మార్చేందుకు సుమారు రూ.4 లక్షలు అవసరమవుతాయని అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే జిఎంఆర్.. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌కు ఫోన్ చేసి ఆసుపత్రి వైరింగ్ పనుల కోసం అవసరమైన నిధులను తక్షణమే మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. సమస్య తీవ్రతను దృష్టిలో ఉంచుకుని వెంటనే నిధులు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు.

నిధులు మంజూరైన వెంటనే పనులను ప్రారంభించి, ఆసుపత్రిలో విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి. ఇకపై ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. కరోనా మహమ్మారి సమయంలో సీఎస్ఆర్ నిధులతో ఆసుపత్రికి జనరేటర్ ఏర్పాటు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తు చేశారు. అత్యవసర సమయాల్లో రోగులకు నిరంతరాయంగా వైద్య సేవలు అందించేందుకు జనరేటర్‌ను పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంచాలని సూచించారు.

అదే విధంగా పటాన్ చెరు ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి సంబంధించి చేపట్టాల్సిన పనులు, అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలు, రోగులకు కల్పించాల్సిన మౌలిక వసతులపై చర్చించేందుకు త్వరలోనే ఆసుపత్రి అభివృద్ధి సలహా కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రతి ఒక్కరికీ మెరుగైన వైద్యం, నాణ్యమైన మౌలిక వసతులు అందేలా చర్యలు తీసుకోవడమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన అంశాల్లో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించేది లేదని, సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే తక్షణమే పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

Printed, Published & Owned by JERIPOTHULA SAMPATH, Printed at SRI BALAJI, H.No. 4-4-85, Tilak road, District Karimnagar. 505 001 (T.S)Published at H.No. 3-6-307, Subhash Nagar, Karimnagar MDI: District, Karimnagar -505 001 (T.S) Editor: JERIPOTHULA SAMPATH, RNI NO. APTEL/2012/53127 CELL:9912758107, telanganavanil@gmail.com